సాక్షి 24|7

మంచిర్యాల

మంగళవారం 29-8-2017

- మంచిర్యాలలో రాజకీయ నేతలు, రియల్టర్ల చేతిలో విలువైన భూములు
- నిబంధనలకు విరుద్ధంగా లావాని పట్టా భూముల కొనుగోళ్లు
- అసైన్డ్‌తో పాటు సర్కారు భూములు సైతం 'బినామీ'ల పేర రిజిస్ట్రేషన్
- భూముల అక్రమ పహణీలకు తప్పడు ఆధార్‌ల లింక్
- గతంలోనే హెచ్చరించిన అప్పటి ఏఎస్పీ విజయ్‌కుమార్
- తహసీల్దార్లు, వీఆర్‌ఓలు ప్రధాన పాత్రధారులు


బినామీ పట్టా!

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల:

పట్టా భూమి... లావని పట్టా భూమి గురించి తెలుసు... కానీ మంచిర్యాల జిల్లాలో 'బినామీ పట్టా'లదే రాజ్యం. రాష్ట్రంలో బినామీల మాటే వినబడవద్దని, ఎవరి భూమి వారి పేరిటే రిజిస్టర్ కావాలని చెప్పుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా మంచిర్యాలలోని బినామీ భూముల గురించి తెలిస్తే నోరెళ్లబెట్టడం ఖాయం. మంచిర్యాల పట్టణంలో జిల్లాల పునర్విభజనకు ముందే భూముల విలువలను అమాంతంగా పెంచేసిన రాజకీయ నేతలు తమ పేరు బయటపడకుండా చూసుకునేందుకు 'బినామీ పట్టా'లకు తెరలేపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంగా మారుతుందని తెలిసి రైతుల పట్టా భూములతో పాటు... దళితులు, రక్షణ శాఖలో పనిచేసిన వారు, స్వాతంత్ర్య సమరయోధులకు సర్కారు పంపిణీ చేసిన లావాని పట్టా భూములను తక్కువ

- మిగతా 2లో▸

324 సర్వే నెంబర్‌లోని 117.04 ఎకరాల భూమిని ఎవరెవరికి లావని పట్టా చేసారో చెపుతూ ఇటీవల ముద్రించిన ఓ పత్రం (ఇందులో ఏసీసీ కంపెనీకి కేటాయించిన 60ఎకరాలను జంగ్ సిపాయికి ఇచ్చినట్లుగా చూపారు)



of the Original nee	Proc. No. & Date	Exten
l Seepai Seepai)		60.00
Mancherial	RDO, Mancherial Award Proc. No. 2966/90 dt.	10.25
nikyam	A4/1040/65 dt.15.02.1969	5.00
par	A4/908/69 dt. 04.03.1969	5.00
wamy	A4/2160/70 dt.17.03.1970	5.00
ah	A4/2647/70 dt. 04.03.1970	2.25
aiah	A4/2647/70 dt.04.03.1970	2.25
	A4/2161/70 dt.17.03.1970	3.00
	A4/2161/70 dt.17.03.1970	5.00
h	A4/2160/70 dt.17.03.1970	4.00
	A4/2160/70 dt.17.03.1970	2.05
		12.04
		117.04

గత ఏఎస్పీ విజయ్‌కుమార్ మంచిర్యాల పట్టణంలోని భూముల కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరిస్తూ విడుదల చేసిన ప్రకటన

'డబుల్' లక్ష్యం చాలా దూరం



- తొలిదశలో మంజూరైన 1530 ఇళ్లకు ముగ్గు పడింది 295కే
- వీటిలో మంచిర్యాల, బెల్లంపల్లి పట్టణాల పరిధిలోనే 280
- దేవాపూర్‌లో 15 ఇళ్ల నిర్మాణానికి ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు
- కొత్తగా నియోజకవర్గానికి వెయ్యి చొప్పున మంజూరు
- నేడు గృహనిర్మాణ శాఖ మంత్రి ఐకే రెడ్డి సమీక్ష

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల:

పేదల సొంతింటి కలను సాకారం చేసే డబుల్ బెడ్ రూం ఇళ్లకు మంచిర్యాల జిల్లాలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. స్థలాలను గుర్తించి, టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాక నిర్మాణాలకు ముగ్గు పడడం లేదు. పట్టణ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ తరహాలో నిర్మించే ఇళ్లకు ముందుకొస్తున్న స్థాయిలో కూడా గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాల కోసం రావడం లేదు. దీంతో తొలిదశలో జిల్లాకు మంజూరైన 1530 ఇళ్లలో

- మిగతా 2లో▸

రూ.4కోట్ల భూమిలో నిర్మాణ పనులు నిలిపివేయిస్తాం

- భూకబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణ
- అఖిలపక్షం నేతలతో కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

2లో▸



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

ఆటలు అంతంతే..

- మైదానాలున్నా.. ఆడించేవారేరి?
- జిల్లాలో 48 పీఈటీ పోస్టులు ఖాళీ
- క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
- నిధులు సైతం నామమాత్రమే
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం



'విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.. క్రీడారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోంది.. వీటిని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి..' అంటూ నిత్యం పాలకులు చెప్పే మాటలు ఆచరణలో అమలుకు నోచని పరిస్థితి. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నా.. పీఈటీ పోస్టులు ఖాళీలు ఉండడం ఇందుకు నిదర్శనం. ఫలితంగా విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కథనం.

మంచిర్యాలస్పోర్ట్స్: జిల్లాలో 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 48 పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 56 ఉన్నత పాఠశాలల్లోనే విద్యార్థులను ఆటలు ఆడించేందుకు అవకాశం ఉంది. అన్ని పాఠశాలల్లో మైదానాలు ఉన్నా పీఈటీలు లేకపోవడంతో విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం అవుతున్నారు. మానసికోల్లాసానికి విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి. పుస్తకాలతోనే విద్యార్థులు రోజంతా పాఠశాలలో గడపడానికి ఇష్టపడటం లేదు. పాఠశాల స్థాయి క్రీడా పోటీలకు కేవలం పీఈటీలు ఉన్న పాఠశాల విద్యార్థులే వెళ్లడం, వారే రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు

- మిగతా 2లో▸

జోరు వాన

- జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం
- ఉప్పొంగిన ప్రాణహిత, వాగులు

మంచిర్యాలఅగ్రికల్చర్: ఉపరితల ఆవర్తనం కారణంగా జిల్లాలో సోమవారం జోరు వాన కురిసింది. ఉదయం నుంచి కురిసిన వర్షంతో వాగులు, వంకలు ఉప్పొంగాయి. జలాశయాలు నిండుకుంటున్నాయి. నెన్నెల, కాసిపేట, మందమర్రి,బెల్లంపల్లి, దండేపల్లి మండలాల్లో భారీ వర్షం నమోదైంది. చెన్నూర్, మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్,

- మిగతా 2లో▸



కోటపల్లి: మండలంలోని బొప్పారంలో తెగిన రోడ్డు

మంచిర్యాల | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

ఆటలు అంతంతే

మొదటిపేజీ తరువాయి

సాధించడంతో మిగతా విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి ఉన్నా రాణించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆగిపోయిన స్టేడియం నిర్మాణం

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం 2013లో అప్పటి ఎంపీ డాక్టర్ జి.వివేకానంద్ రూ.కోటి నిధులు మంజూరు చేశారు. 2015లో ఎంపీ బాల్కసుమన్ అదనంగా మరో రూ. 1.65 కోటి మంజూరు చేశారు. పాఠశాల మైదానం తమదేనంటూ కొందరు కోర్టుకు వెళ్లడంతో స్థలం వివాదంగా మారింది. దీంతో అప్పటి నుంచి రూ.2.65 కోట్లు అలాగే ఉండిపోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సింగరేణి స్టేడియంలపైనే ఆధారం

జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, రామకృష్ణాపూర్, బెల్లంపల్లిలో సింగరేణి యాజమాన్యం నిర్మించిని మినీ స్టేడియంలపైననే ఆధారపడక తప్పడం లేదు. ప్రభుత్వ పరంగా జిల్లాలో ఎక్కడ కూడ మినీ స్టేడియంలు లేవు. దీంతో క్రీడాపోటీలను సింగరేణి స్టేడియంలలోనే నిర్వహిస్తున్నారు క్రీడా సంఘాల నాయకులు.

పోస్టులను భర్తీ చేయాలి



ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. సగానికి పైగా పాఠశాలల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పీఈటీలు ఉన్న పాఠశాలల్లో విద్యార్థులు పలు క్రీడల్లో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్తుంటే పీఈటీలు లేని పాఠశాలల విద్యార్థులు టాలెంట్ ఉన్నా తమకు ఆ అదృష్టం దక్కడం లేదని ఆవేదన వక్తం చేస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులు లీజర్ పీరియడ్‌లలో విద్యార్థులను ఆటలు ఆడిస్తున్నారు. ఉన్నత పాఠశాలల తోపాటు ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా పోస్టులను భర్తీ చేస్తే విద్యార్థులు పదేళ్ల వయస్సు నుంచే ఆటల్లో ప్రావీణ్యం పొందడానికి అవకాశాలు ఉంటాయి.

– రాజన్న, మంచిర్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

నిధులు పెంచాలి



క్రీడా సౌకర్యాల కోసం ప్రభుత్వం పాఠశాలలకు ఇచ్చే నిధులను పెంచాలి. అలాగే క్రీడా పరికరాలు ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యకు సరిపడేవిధంగా లేవు. పాత పరికరాలతోనే ఆడుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్తవి కొనుగోలు చేయాలి. ప్రతి మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించి స్టేడియం ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. ఉన్నత పాఠశాకు తప్పని సరిగా పీఈటీ ఉండాలి.

– బెల్లం శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదరి

బినామీ పట్టా!

మొదటిపేజీ తరువాయి

ధరలకు కొనుగోలు చేసి, సొంత భూములుగా రిజిస్టర్ చేయించుకున్నారు. వీటికి అనుకొని ఉన్న సర్కార్ భూములను సైతం లావని పట్టా స్థలాలతో కలపి కబ్జా చేశారు. భవిష్యత్తులో రాజకీయంగా ఎదిగితే ఇబ్బందులు తలెత్తకుండా నమ్మకమైన 'బినామీ'ల పేర పట్టాలు చేయించారు. ఈ క్రమంలో ఇతరుల ఆధార్ నెంబర్లను భూములకు అనుసంధానం చేసి పహాణీల్లోకి ఎక్కించిన బాగోతాలు కూడా తాజాగా వెలుగుచూస్తున్నాయి. జిల్లాల పునర్విభజన ముందు వరకు మంచిర్యాల ఏఎస్పీగా పనిచేసిన ప్రస్తుత గద్వాల ఎస్పీ విజయ్‌కుమార్ ఈ బినామీ భూములపై ప్రజలను హెచ్చరించినా, ఆయన బదిలీ అయ్యాక యథాతథంగా పాత పద్ధతుల్లోనే సాగుతున్నాయి.

324 సర్వే నెంబర్‌లో అసైన్డ్ భూములు హుష్‌కాకి..

మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రి పేరిట 57.04 ఎకరాల భూమి వెబ్ పహాణి రికార్డుల్లోకి ఎక్కడంతో వివాదాస్పదమైన 324 సర్వే నెంబర్‌లో ప్రభుత్వానికి చెందిన 117.04 ఎకరాల భూమి ఉంది. ఆర్డీవో రికార్డుల ప్రకారం ప్రస్తుతం ఇక్కడ మిగిలింది కేవలం 12.04 ఎకరాలు మాత్రమే. 1969 నుంచి 1990 వరకు 70.25 ఎకరాలను ఏసీసీ (ప్రస్తుత ఎంసీసీ)కి కేటాయించారు. మిగిలిన దాంట్లో ఎం.మాణిక్యం, ఎం.కుమార్, ఎం.మునిస్వామి, వీర్ల నారాయణకు తలా ఐదెకరాల చొప్పున 20 ఎకరాలు, తూటి మల్లయ్య, తూటి మధునయ్యలకు తలా 2.25 ఎకరాలు, వీర్ల లింగయ్యకు 3 ఎకరాలు, గడ్డం శంకరయ్యకు 4 ఎకరాలు, గుర్రం రాజంలకు 2.05 ఎకరాలను కేటాయిస్తూ లావాని పట్టాలు ఇచ్చారు. అంటే ఏసీసీకి కేటాయించింది పోగా 34.75 ఎకరాలు వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులపేర్ల మీద లావాని పట్టాలుగా ప్రస్తుతం ఉండాలి. ఈ భూములను వీరు గాని, వీరి వారసులు గానీ ఎవరికి విక్రయించడానికి వీల్లేదు. అయితే ప్రస్తుతం వీటిలో 80 శాతం భూములు వేరే వ్యక్తుల చేతుల్లోకి పోయి వెబ్ పహాణిల్లో కొత్త పట్టాదారులు పుట్టుకొచ్చారు. ఇక్కడ రికార్డుల్లో ఉన్న స్థలానికి పొంతన లేకుండా అదనంగా 70.29 ఎకరాలు వెబ్ పహాణిల్లోకి ఎక్కినట్లు సాక్షాత్తూ ఆర్‌డీవో శ్యామలాదేవి కలెక్టర్‌కు వివరణ ఇవ్వడం విశేషం. రెవెన్యూ అధికారులు రాజకీయ నేతలకు జీహుజూర్ అంటూ ఇష్టారాజ్యంగా పహాణీల్లోకి ఇతరుల పేర్లను ఎక్కించి, రాజకీయ బినామీలకు అవకాశం కల్పించారు. కోట్ల రూపాయల విలువైన భూములకు రూ.లక్షలు ఎరగా వేసి 'బినామీ'ల పేర అనుభవిస్తున్న నేతల గుట్టు విప్పేదిశగా జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

ఇంకెన్నెన్నో...

మంచిర్యాల, గర్మిళ్ల, నస్పూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో కోట్ల విలువైన సర్కారీ, లావని పట్టా భూములు అధికార పార్టీకి చెందిన నేతల 'బినామీ'ల పేర రిజిస్టర్ అయిపోయాయి. ఇప్పటికీ పహాణీల్లో ఒక పేరుంటే రిజిస్ట్రేషన్ శాఖ రికార్డుల్లో నేతల బినామీల పేర్లు దర్శనమిస్తున్నాయి. చెరువుల శిఖం భూములు, సింగరేణి సంస్థ ఆధీనంలో ఉన్న భూములు కూడా నేతల పాలయ్యాయి. వివాదాస్పదమైన 324, 345, 421, 42, 64, 72, 707, 708, 65 సర్వే నెంబర్‌లతో పాటు వందలాది ఎకరాల్లోని భూములు రాజకీయ నేతలకు చెందిన బినామీల పేర్ల మీద ఉన్నాయి. మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, వారి కుటుంబాలు ఇందులో ఉండడం విశేషం.

గత ఏఎస్పీ విజయకుమార్ హెచ్చరించినా...

ప్రస్తుత గద్వాల జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్ జిల్లాల పునర్విభజనకు ముందు సుమారు ఏడాదిన్నర కాలం మంచిర్యాల ఏఎస్పీగా పనిచేశారు. 324 సర్వే నెంబర్‌లోని భూముల ఆక్రమణలపై ఆయన అప్పుడే దృష్టి పెట్టారు. అదే సమయంలో మంచిర్యాల రెవెన్యూ గ్రామం పరిధిలోని వివాదంలో ఉన్న సర్వే నెంబర్లు 199, 204, 208, 209, 251, 262, 267, 268, 276, 310, 311, 316, 320, 337, 340, 345, 415, 416, 417, 426, 428లలో భూములను కొనుగోలు చేసేటప్పుడు వాటి రికార్డులను పరిశీలించాలని ప్రజలను హెచ్చరిస్తూ ప్రకటనలు విడుదల చేశారు. అలాగే గర్మిళ్ల రెవెన్యూ గ్రామం పరిధిలో 87, 331, 356, 474, 476, 480 సర్వే నెంబర్లు, నస్పూర్‌లోని 40, 42, 43, 44, 46, 48, 58, 64 కూడా వివాదాస్పదమైనవేనని హెచ్చరించారు. విజయ్‌కుమార్ ఏఎస్పీగా ఉన్నప్పుడు కేసుల భయంతో కిక్కురుమనకుండా ఉన్న భూ ఆక్రమణలకు పాల్పడే రాజకీయ నాయకులు కొత్త జిల్లా ఏర్పాటైన తరువాత రెచ్చిపోవడం గమనార్హం.

రూ.4కోట్ల భూమిలో నిర్మాణ పనులు నిలిపివేయిస్తాం

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: మంచిర్యాల రైల్వేస్టేషన్‌కు సమీపంలోని వివాదాస్పద స్థలంలో జరుగుతున్న నిర్మాణం పనులను నిలిపివేయించనున్నట్లు కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే జి.అరవింద్‌రెడ్డి (కాంగ్రెస్)తో పాటు అఖిలపక్ష నాయకులు మల్లారెడ్డి (బీజేపీ), కలవేణి శంకర్ (సీపీఐ), చెన్నూరు మాజీ ఎమ్మెల్యే సంజీవరావు తదితరులు సోమవారం కలెక్టర్‌ను కలిసి మంచిర్యాల పట్టణంలో జరుగుతున్న భూ కబ్జాల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ భర్త రమేష్ రైల్వేస్టేషన్ సమీపంలోని 100 గజాలు కూడా లేని పాత దత్తాత్రేయ లాడ్జిని కొని 464 గజాల్లో రెగ్యులరైజేషన్ చేయించి భవనం నిర్మిస్తున్నాడని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం 'సాక్షి' దినపత్రిక బయటపెట్టినప్పటికీ రూ.4 కోట్ల విలువైన స్థలాన్ని జిల్లా యంత్రాంగం ప్రైవేటు వ్యక్తికి అప్పనంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ సదరు నిర్మాణం పనులు నిలివేయించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు రెగ్యులరైజేషన్ తీరుతెన్నెలపై విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌డీవోను విచారణాధికారిగా నియమించిన విషయాన్ని నేతలకు తెలిపారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని నిలిపివేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని, పనులు ఆపకపోతే ఈసారి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అరవింద్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

జోరు వాన

మొదటిపేజీ తరువాయి

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షంతో జిల్లా సరిహద్దులోని నీల్వాయి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. వేమనపల్లి, కోటపల్లి మండలంలోని ఎంచపెల్లి, అర్జునగుట్ట, జనగామ, ఆలుగామ గామాల వద్ద ప్రాణహిత ఉగ్రరూపం దాల్చింది. ఇటీవల నాట్లు వేసిన వరి పొలాలకు ఈ వర్షంతో మేలు చేకూరనుంది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో జలాశయాలు ఆలస్యంగానైనా నిండుకునే అవకాశం ఉంది. దీంతో వాటి కింద సాగు చేస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 6.7మిల్లీమీటర్ల వర్షం..

ఆదివారం నుంచి సోమవారం వరకు 6.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నెన్నెలలో 32.8 మిల్లీమీటర్లు, కాసిపేటలో 22.3 మిల్లీమీటర్లు, మందమర్రిలో 13.2 మిల్లీమీటర్లు, బెల్లంపల్లిలో 13.15, దం డేపల్లిలో 12.4 మిల్లీమీటర్లు, కోటపల్లిలో 5.23 మిల్లీమీటర్లు, చెన్నూర్‌లో 2.2 మిల్లీమీటర్లు, మంచిర్యాల 1.65 మిల్లీమీటర్లు, జైపూర్‌లో 1.15 మిల్లీవీ ంటర్లు నమోదైంది. జిల్లా సాధారణ వర్షపాతం 804.4 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకు 510.1 మిల్లీమీటర్లు నమోదైంది. సగటున 37 శాతం లోటు నెలకొంది.

ఇన్‌చార్జి ఏపీపీగా రవీందర్



ఏపీపీ రవీందర్

మంచిర్యాలక్రైం: మంచిర్యాల ప్రిన్సిపల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఇన్‌చార్జి ఏపీపీగా నంది రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రవీందర్ ఉట్నూర్ కోర్టులో పూర్తిస్థాయి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పనిచేస్తున్నారు. ఆయన మంచిర్యాల కోర్టులో వారానికి రెండు రోజులు హాజరవుతారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు రవీందర్‌కు అభినందనలు తెలిపారు.

'డబుల్' లక్ష్యం చాలా దూరం

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 295 ఇళ్ల పనులు మాత్రమే మొదలయ్యాయి. ఇందులో మంచిర్యాల, బెల్లంపల్లి మున్సిపాలిటీల పరిధిలో 280 కాగా, గ్రామీణ ప్రాంతంలో కాసిపేట మండలం దేవాపూర్‌లో 15 ఇళ్లకు ముగ్గుపోశారు.

ఎట్టకేలకు...

జిల్లాకు మంజూరైన 1530 ఇళ్లలో పట్టణ ప్రాంతాలకు 570, గ్రామీణ ప్రాంతాలకు 740 కేటాయించారు. ఈ మేరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో స్థలాలను గుర్తించి, టెండర్ల ప్రకటన ఇస్తున్నా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. పట్టణ ప్రాంతాల్లో నిర్మాణానికి 570 ఇళ్లకు గాను 440 ఇళ్ల నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించగా, 280 ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వీటిలో మంచిర్యాలలో 345 సర్వే నెంబర్‌లోని రాజీవ్‌నగర్‌లో 120 ఇళ్లకు 4.08 ఎకరాల స్థలాన్ని ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించారు. విద్యుత్, బోర్‌వెల్స్ ఏర్పాటు పనులు సాగుతున్నాయి. బెల్లంపల్లిలో 160 ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులు మొదలైనట్లు అధికారులు చెప్పారు.

గ్రామాల్లో స్పందన కరువు

గ్రామీణ ప్రాంతాల్లో 960 ఇళ్లను మంజూరు చేయగా, 740 నిర్మాణాలకు సంబంధించి స్థలాలను గుర్తించి టెండర్లు పిలిస్తే.. 15 నిర్మాణాలకు మాత్రమే కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. కాసిపేట మండలం దేవాపూర్ గ్రామ పరిధిలో ఈ నిర్మాణాలు సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాలకు వ్యయం ఎక్కువ అవుతుండడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెపుతున్నారు.

కొత్తగా నియోజకవర్గానికి వెయ్యి...!

తొలిదశలో మంజూరు చేసిన 1530 ఇళ్లలో 20 శాతం కూడా నిర్మాణం జరుపుకోని పరిస్థితుల్లో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికో వెయ్యి ఇళ్ల చొప్పున మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ లెక్కన మంచిర్యాల జిల్లాకు మరో మూడువేల ఇళ్లు మంజూరయ్యాయి. తొలిదశకే దిక్కులేని పరిస్థితుల్లో రెండోదశ పనులు ఎప్పుడు మొదలవుతాయని అధికారులే ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై రాష్ట్రగృహనిర్మాణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకొంది. మంత్రి సమీక్ష తరువాతైనా మార్పు ఉంటుందేమో చూడాలి.

ప్రభుత్వ భూముల సర్వేకు ప్రత్యేక బృందం ఏర్పాటు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లా నస్పూరు మండలంలోని ప్రభుత్వ భూములను సర్వే చేసేందుకు సర్వే టీంను శనివారం నియమించినట్లు కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బృందంలో ఇద్దరు తహసీల్దార్లు, ఇద్దరు సర్వేయర్లు, ఇద్దరు ఆర్‌ఐలు, ఇద్దరు వీఆర్వోలు ఉన్నట్లు తెలిపారు. వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందజేయాలని సర్వే టీంను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు మెమో

మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఎలాంటి అనుమతి లేకుండా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తీవ్రంగా స్పందించారు. ఈమేరకు కమిషనర్‌కు మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఆన్‌లైన్ మోసం

ఖాతానుంచి రూ.29వేలు మాయం



ఆదిలాబాద్: రిమ్స్ వైద్య కళాశాల సూపరింటెండెంట్ రఘుకుమార్ బ్యాంక్ ఖాతా నుంచి రూ.29,577 నగదు తనకు తెలియకుండానే ఇతర ఖాతాకు బదిలీ అయ్యాయి. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఏజీఎల్ సేల్స్ పీ/ఎల్ 0307కు ఈనెల 26న ట్రాన్స్‌ఫర్ అయినట్లు తన మొబైల్‌కు మెసేజ్ రావడంతో ఒక్కసారిగా కంగుతున్నారు. వెంటనే తన నగదు రికవరీ అయ్యేలా చూడాలని బ్యాంకు అధికారులను కోరినట్లు తెలిపారు. గతంలో కూడా తన ఖాతా నుంచి రూ. 2వేల నగదు ఇతర ఖాతాకు బదిలీ అయినట్లు చెప్పారు. ఈ మేరకు మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫార్ ద్వారా తన డబ్బులు మాయం కావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

వేధింపులకు బాలిక బలి..!

- ఈ నెల 25న ఇంటినుంచి అదృశ్యం
- రెండు రోజుల తర్వాత పెన్‌గంగలో మృతదేహం లభ్యం
- గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వేధిస్తున్నారని లేఖ
- మనస్తాపంతో నదిలో దూకి ఆత్మహత్య



నదిలో తేలుతున్న నిరోష మృతదేహం

సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామానికి చెందిన ఎల్ములే నిరోష(17) ఆదివారం గ్రామ సమీపంలోని పెన్‌గంగలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని లోనవెల్లి గ్రామానికి చెందిన రమేష్, సునీల్ అనే ఇద్దరు యువకులు తరచూ వేధిస్తుండటంతో మనస్తాపానికి గురైన నిరోష ఈనెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయింది. 26న యువతి తండ్రి మోహన్ సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. 27న సాయంత్రం గ్రామ సమీపంలోని పెన్‌గంగలో మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు సమాచారం అందించడంతో సోమవారం వెలికితీశారు. రమేష్, సునీల్ తనను వేధిస్తుండేవారని, వారితో మాట్లాడాలని జావిడి పుష్ప, జావిడి ప్రకాష్, జావిడి రేఖాబాయి సైతం వేధిస్తుండేవారని నిరోష లేఖ రాసి ఇంటినుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఆ లేఖను మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు అప్పగించారు. తమ కూతురు మృతుకి కారణమైన ఇద్దరు యువకులతో పాటు మిగతా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలికను బలిగొన్న జ్వరం

చెన్నూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో విషాదం

- జ్వరంతో ఎనిమిదో తరగతి విద్యార్థిని అఖిల మృతి
- అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబసభ్యుల ఆందోళన
- విద్యార్థి సంఘాల మద్దతు
- ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు హామీతో ఆందోళన విరమణ



ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఇన్‌సెట్‌లో అఖిల మృతదేహం

చెన్నూర్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకల పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని అల్లూరి అఖిల (13) జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని లోటస్ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి మృతి చెందింది. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన అల్లూరి బాలయ్య, భూమక్క దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన బాలయ్య పెద్దమ్మాయికి వివాహం చేయగా.. రెండో కుమార్తె 10వ తరగతి చదువుతోంది. చిన్నకుమార్తె అఖిల పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి. ఈ నెల17న అఖిలకు జ్వరం రావడంతో సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు 18న మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడా జ్వరం తగ్గకపోవడం 19న తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన వెళ్లి హైదరాబాద్‌లోని లోటస్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న అఖిల ఆదివారం రాత్రి మృతి చెందింది.

జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన అల్లూరి బాలయ్య, భూమక్క దంపతులది పేద కుటుంబం. వారికి ముగ్గురు కుమార్తెలు. అష్టకష్టాలు పడి పెద్దమ్మాయికి వివాహం చేశారు. మిగతా ఇద్దరు కూతుళ్లను బాగా చదివించాలన్నది వారి ఆశ. రెండో కుమార్తె పదో తరగతి, చిన్నకుమార్తె అఖిలను చెన్నూర్‌లోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నారు. ఇంతలో ఆ తల్లిదండ్రుల కల చెదిరిపోయింది. ఈ నెల 17న సన్నగా మొదలైన జ్వరం చివరకు అఖిల ప్రాణాలనే తీసుకెళ్లింది. కన్నవారికి పుట్టెడు దుఃఖం మిగిల్చింది.

అధికారుల నిర్లక్ష్యమే కారణం

అఖిల మృతదేహాన్ని సోమవారం మధ్యాహ్నం ఇక్కడికి తీసుకొచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్, డీసీవో, ఆర్సీవో నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ మృతి చెందిందని అఖిల మృతదేహంతో తల్లిదండ్రులు పాఠశాల ఎదుట, అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. వారి ఆందోళనకు విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. వారంరోజుల నుంచి జ్వరం వస్తున్నప్పటికీ తమకు సమాచారం ఇవ్వకుండా పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పరిస్థితి విషమించిన తర్వాత మంచిర్యాల ఆసుపత్రిలో చేర్పించి తమకు సమాచారం ఇచ్చారన్నారు. ముందుగా సమాచారం ఇస్తే తమ బిడ్డను కాపాడుకునే వారిమని దంపతులు విలపించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి..

అఖిల మృతికి నిరసనగా విద్యార్థి సంఘాల నాయకులు మూడుగంటల పాటు ఆందోళన చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్, డీసీవో, ఆర్సీవోలను సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం, ఒకరికి ఉద్యోగం, మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. సీఐ వెంకటరమణ, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో మల్లేశం సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పారు. ఆర్డీవో వచ్చి డిమాండ్లు ఒప్పుకునేంత వరకు ధర్నా విరమించేది లేదని వారు తేల్చిచెప్పారు.

ప్రభుత్వ విప్ కంటితుడుపు హామీ

వెంటనే తహసీల్దార్ దిలీప్‌కుమార్ ఫోన్ ద్వారా ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలును సంప్రదించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటానని విప్ ఓదెలు హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రూ.20 వేలు అందజేశారు. అనంతరం నాయకులు విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి ప్రిన్సిపాల్‌తో పాటు జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో ఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, బీఎస్పీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం సంతోశ్, బీసీ సంక్షేమ సంఘం ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు తాటికొండ సురేశ్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్, పీడీఎస్‌యూ నాయకులు శ్రీకాంత్, నేతకాని సంఘం నాయకలు కామెర సంపత్, జాడి నర్సయ్య, నాగేందర్, పాతర్ల నాగరాజు పాల్గొన్నారు.

చిన్నారి మృతదేహం లభ్యం



అతిథి మృతదేహం

జైనథ్(ఆదిలాబాద్): మండలంలోని డొల్లార గ్రామ సమీపంలో ఆదివారం పెన్‌గంగానదిలో పడి మృతి చెందిన చిన్నారి అతిథి మృతదేహం సోమవారం లభించింది. ఆదివారం తన కూతురు అతిథితో సహా పెన్‌గంగాలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ పట్టణంలోని ధోబికాలనీకి చెందిన స్వప్న మృతదేహం ఆదివారమే లభించింది. కాగా చిన్నారి మృతదేహం కోసం పోలీసులు తీవ్రంగా గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన 20 మంది జాలర్లు పెన్‌గంగలో గాలించగా మధ్యాహ్నం డొల్లార బ్రిడ్జికి సమీపంలో మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించినట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు.

తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య



ప్రియ(ఫైల్)

నేరడిగొండ(బోథ్): తల్లి మందలించిందని కూతురు క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తేజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సింగిడి నర్సారెడ్డి –జ్యోతి దంపతుల ఒక్కగానొక్క కుమార్తె ప్రియ (16). బంధువుల శుభ కార్యానికి కుటుంబసభ్యులంతా కలిసి ఆదివారం బోథ్ మండలంలోని ఫంక్షన్ హాల్‌కు వెళ్లారు. కార్యక్రమ అనంతరం కూతురు ప్రియను ముందుగా బంధువులతో ఇంటికి పంపించారు. కొద్దిసేపటికి తల్లిదండ్రులు ఇంటికి రాగా, కూతురు కనిపించకపోవడంతో ప్రియను ఇంటికి పిలిపించి తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైంది. క్షణికావేశంలో ఇంటి డాబాపైకెళ్లి అక్కడే ఉన్న పురుగుల మందు తాగింది. విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు వెంటనే ప్రైవేట్ వాహనంలో బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడినుంచి 108లో నిర్మల్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతిచెందింది. ప్రియ బోథ్ మండలం పొచ్చర వద్ద గల సెయింట్ థామస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఒక్కగానొక్క కూతురు ఇలా చేయడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

జీవితంపై విరక్తిచెంది మహిళ ఆత్మహత్య



చంద్రకళ మృతదేహం

కెరమెరి(ఆసిఫాబాద్): మండలంలోని జన్కాపూర్‌కు చెందిన బానోత్ చంద్రకళ (40) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మద్యానికి బానిసైన చంద్రకళ జీవితం విరక్తి చెంది ఆదివారం అర్ధరాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగింది. గమనించిన భర్త సుభాశ్ కెరమెరి ప్రభుత్వ ఆస్పత్రి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆసిఫాబాద్‌కు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు క్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.8°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ 08752 255550
ఈవో 94910 00656
సూపరింటెండెంట్ 94411 29737
వైశ్యసత్రం 08752 255521
బ్రాహ్మణసత్రం 08752 255522





Padi-Panta

సోయా పంటలో పొంచి ఉన్న చీడపీడలు

మంచిర్యాలఅగ్రికల్చర్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ ఆరంభంలో కురిసిన వర్షాలతో దాదాపుగా లక్ష హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు సోయా విత్తుకున్నారు. ప్రస్తుతం పంట 50 నుంచి 60 రోజుల దశలో ఉండి పూత, కాత దశకు చేరుకుంది. ఈ పంటలో వివిధ రకాల చీడ పురుగులు ఆశించి దిగుబడులను నష్టపర్చే ప్రమాదం ఉంది. దీనికోసం సరైన సమయంలో సస్యరక్షణ చర్యలను చేపట్టి దిగుబడులను కాపాడుకోవచ్చని ఏరువాక కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త రాజశేఖర్ వివరిస్తున్నారు.

పల్లాకు తెగులు..

పల్లాకు తెగులు సోకిన సోయా పంట ఆకుల మీద పసుపు పచ్చని పొర ఏర్పడి మొత్తం ఆకులు పసుపు రంగులోకి మారతాయి. ఈ తెగులు సోకిన మొక్కలలో కాయలు ఏర్పడవు. తెగులుకారక వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.

నివారణ..

15 గ్రాముల కార్బొనల్ఫాన్ లేదా మూడు గ్రాముల మిడా క్రోసిన్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలి. వ్యాధి సోకిన మొక్కల్ని పొలంలోంచి తీసి కాల్చివేయాలి.

రసం పీల్చు పురుగులు..

చిన్న పరిమాణంలో ఉండి ఆకుల నుంచి, లేత చిగురుల నుంచి లేత కాండం నుంచి రసాన్ని పీల్చి పంటకు నష్టం కలిగిస్తాయి. ఆకుల అడుగుభాగం నుంచి రసం పీల్చడంతో ఆకులు పసుపు, గోధుమ రంగుకు మారి, మొక్క ఎదుగుదల లోపిస్తుంది.

నివారణ..

తామర పురుగుల ద్వారా మొవ్వకుళ్లు, తెల్ల దోమల వల్ల మొజాయిక్ తెగుళ్ల వ్యాప్తి చెందుతాయి. రసం పీల్చు పురుగుల నివారణకు పొలంలో పసుపు, నీలి రంగు జిగురు ఆకర్షక ఎరలను ఉంచాలి. వీటికి పురుగులు ఆకర్షించబడి జిగురుకు అతుక్కొని చనిపోతాయి. ఉధృతి ఎక్కువగా ఉంటే ఎసిఫేట్ 1.5గ్రా. (లేదా) డైమిథోయేట్ 2 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆకుతినే పరుగులు..

వీటి రెక్కల పురుగు వెనుక జత రెక్కల మధ్యలో తెల్లని చారలు ఉండి, ముదురు గోధుమ రంగు చుక్కలు వెలుపలి అంచు వెంట ఉంటాయి. ఇవి ఆకులపై గుడ్లను ఉంచుతాయి. ఇవి పొదిగి లద్దె పురుగులుగా మారి ఆకులను గీకి తింటాయి.

సరైన సమయంలో గుర్తిస్తే దిగుబడులు


సోయా పంట

నివారణ..

మొదటి దశ లార్వాలను గుర్తించిన వెంటనే వేప నూనె 5 మి.లీ/లీ పిచికారీ చేయాలి. బాక్టీరియా సంబంధిత మందులు (డైపెల్)ను 400 గ్రామ/ఎకరానికి పిచికారీ చేయాలి.

పొగాకు లద్దె పురుగు..

వీటి రెక్కల పురుగులు ఆకుల మీద సమూహాలుగా గుడ్లను ఉంచుతాయి. వీటి నుంచి పురుగులు పొదిగి ఆకుల మీద పత్రహరితాన్ని తింటాయి. ముదిరిన లద్దెపురుగులు ఆకుల్ని జల్లెడగా మారుస్తాయి.

నివారణ..

- గుడ్ల సముదాయం కనిపించిన ఆకులను గుడ్లతో సహా నాశనం చేయాలి.
- లేత లార్వాల సముదాయం ఉన్న ఆకులను గమనించి కత్తిరించి దూరంగా నాశనం చేయాలి
- తొలి దశలో వేపనూనె 5 మి.లీ/ లీ లేదా బ్యాక్టీరియా సంబంధిత మందులు (బి.టి) డైపెల్‌ను 2 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కాండం తినే పురుగులు..

కాండపు ఈగ: తల్లి ఈగలు నలుపు రంగులో మెరుస్తూ చురుగ్గా తిరుగుతూ ఉంటాయి. ఇవి లేత ఆకుల మీద, చిన్న గుంటలు చేసి గుడ్లను ఉంచుతాయి. వీటి నుంచి పొదిగిన లార్వాలు దగ్గరలోని ఆకు కాడల ద్వారా కాండలంలోనికి రంధ్రం చేసి ప్రవేశిస్తాయి. కాండం లోపలి పదార్థాన్ని మొత్తం తినడం వల్ల మొక్కలు వడలి ఎండి చనిపోతాయి.

నివారణ..

తొలి దశలో రక్షణ కోసం ఫోరేట్ 10గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ 3 గ్రా. గుళికలను పొలంలో చల్లుకోవాలి. పైరుపై ఆశించినపుడు నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా/లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు




హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	9704646937
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9063117769
నస్పూర్	9177778751
లక్షెట్టిపేట	9849954456
దండేపల్లి	9963306884
జన్నారం	9492132722

పంటలు కళకళ..

వర్షాలతో రైతుల్లో ఆనందం
పొలాల్లో బిజీబిజీ
95 శాతం పంటల సాగు



మంచిర్యాలఅగ్రికల్చర్: గత పది రోజుల నుంచి ఆశాజనకంగా కురుస్తున్న వర్షాలు రైతన్నలకు ఊరటనిచ్చాయి. కాలం ప్రారంభమైనా వర్షాలు లేకపోవడంతో ఒకింత ఆందోళనకు గురైన రైతులు ప్రసుత్త వర్షాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని హాజీపూర్, లక్సెటిపేట్, దండేపెల్లి, జన్నారం, మంచిర్యాల మండలాల్లో పంటలు జోరుగా సాగువుతున్నాయి. పత్తి, కంది, పెసర, వరి, తదితర కూరగాయల పంటలకు వర్షంతో ప్రాణంపోసినట్లయింది. మరోవైపు వరినాట్లు కూడా దాదాపు పూర్తికావస్తున్నాయి. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా పచ్చదనంతో పంటలు కళకళలాడుతున్నాయి.

ఆశాజనకంగా పంటలు..

వర్షాలతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. పత్తి, పెసర పంటలు పూత, కాత దశకు చేరకున్నాయి. వర్షాలు ఓ రకంగా అధిక దిగుబడికి మేలు చేస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల పంటలు కూడా ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్నాయి. కాత మరితం పెరగలంటే నీటి తడులు కీలకం కాగా ఈ వర్షాలు వాటికే అనుకులంగా మారాయి.


పత్తిపంట

డివిజన్‌లో సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)

పంట	సాధారణ సాగు	ఇప్పటి వరకు
పత్తి	41,770	35,557
వరి	23,715	26,382
మొక్కజొన్న	728	106
పెసర	668	375
కంది	1,735	1,608
మినుము	30	13
మిర్చి	300	--
సోయాబీన్	165	80
పసుపు	233	12
మొత్తం	**70,873**	**64,133**

మంచిర్యాల డివిజన్‌లో ఇప్పటి వరకూ సాధారణ సగటు వర్షపాతం కంటే 36శాతం లోటు ఉంది

కూలీ పనులు దొరుకుతున్నాయి



వర్షాలు లేక ఇన్ని రోజులు కూలీ పనులు దొరకలేదు. వర్షాలు పడుతుండడంతో వరినాట్లు, పత్తి మందులు కొట్డడం, పొలాలకు ఒడ్లు పెట్టడం తదితర వ్యవసాయ పనులు దొరకుతున్నాయి. గత వారం రోజులుగా వరిపోలాల పనికి పోతున్నాం. రోజుకు రూ. 200 నుంచి రూ. 300 వస్తున్నాయి.

– మర్యాద రాజేందర్, గుడిపేట్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



దండేపల్లి: మండలంలోని చింతపల్లి నుంచి కుందేళ్లపహాడ్ వెళ్లే రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్(ఎస్ఎస్1)(వ్యవసాయ మోటార్ల కోసం) ప్రమాదకరంగా ఉంది. దీని చుట్టూ కంచె లేదు. పిచ్చి మొక్కలు మొలిశాయి. ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే పిచ్చి మొక్కలు తొలగించి కంచె ఏర్పాటు చేయాలి.

- చుంచు చందు, చింతపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

డీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మంచిర్యాలసిటీ: డెమక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పుప్పాల సంతోష్, ఉపాధ్యక్షుడిగా అమ్జద్‌పాషా, బొల్లంపల్లి కుమార్, ప్రధాన కార్యదరిగా మోతె జయకృష్ణ, కార్యదర్శులుగా అసంపల్లి రమేశ్, విజయ, అంబాల శ్రీనివాస్, రాజేశం, రాష్ట్ర కౌన్సిలర్లుగా శ్రీనివాస్, ఫాతిమా, బాబ్జీ, అశోక్, జాకిర్‌హుస్సేన్ ఎన్నికయ్యారు.

ఆర్ఎస్ఎఫ్ కార్యవర్గం ఎన్నిక

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రిపబ్లికన్ విద్యార్థి సంఘం హాజీపూర్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కలమండ దేవకుమార్, సహాయ కార్యదర్శులుగా బొప్పు రమేశ్, మేసు ప్రవీణ్, కోశాధికారిగా వినోద్ ఎన్నికయ్యారు. వీరికి ఆర్వీఐ జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఆనె రాజేశ్ నియామక పత్రాలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలు పరిశీలన

మంచిర్యాలటౌన్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీఎస్ ఆర్గనైజేషన్ సభ్యులు సోమవారం పరిశీలించారు. ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ మంగతాయారు రాంనగర్ 1, ఎన్టీఆర్‌నగర్ 1,2 కేంద్రాలను సందర్శించి చిన్నారులకు ప్రీస్కూల్ విధానంలో అందిస్తున్న బోధన, పోషకాహారం పరిశీలించారు. సూపర్‌వైజర్ సులోచనాదేవి, టీచర్లు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

యాదవుల అభివృద్ధికే గొర్రెలు పంపిణీ

- ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్సెట్టిపేట: గొల్లకుర్మ, యాదవుల అభివృద్ధి కోసమే ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేటలో సోమవారం ఆయన 42 మంది యాదవులకు సబ్సిడీ గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చుంచు చిన్నయ్య, ఏఎంసీ చైర్మన్ బియ్యాల తిరుపతి, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీలు షాహెద్‌అలీ, రాజేశ్వరి, సర్పంచ్ లిం బాద్రి, నాయకులు ఏసన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు.


యాదవులకు గొర్రెలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నేడు ఉపముఖ్యమంత్రి రాక

జన్నారం: మండలంలో నేడు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ విలేకరులతో తెలిపారు. రూ.1.25 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాల భవనాన్ని కడియం ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ మేరకు ఏర్పాట్లు పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఐకేరెడ్డి, జోగు రామన్న రానున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

లోకల్ వాయిస్

వంతెన నిర్మించాలి



జన్నారం: మా గూడెం నుంచి కొత్తపేట్‌కు రావాలంటే మధ్యలో కొత్తపేట్ చెరువు అలుగునీరు పారుతుంది. దీం తో సామాగ్రి కోసం బయటకు వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది. వర్షం పడితే నీళ్లు పెరిగి వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ విషయంలో అధికారులు స్పందించి అలుగు నీరు పారే స్థలంలో వంతెన కట్టాలి.

- మారు, రాగికుంట

డ్రెయినేజీలు శుభ్రం చేయాలి



మా ఇళ్లముందు నుంచి మురుగు నీరు పారుతోంది. దీంతో కంపు వాసన వస్తుంది. అంతట మోరీలు తీస్తున్నా మా ఊళ్లో తీస్త లేరు. మురుగు కాలువలు తీయక పోవడంతో నీళ్లు రోడ్డుపై పారుతున్నాయి. అధికారులు స్పందించి డ్రెయినేజీలు శుభ్రం చేయించాలి. - నరేశ్, కవ్వాల్

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం



బజార్‌హత్నూర్: వంతెనపై నుంచి ప్రవహిస్తున్న కడెం నది



బజార్‌హత్నూర్ మండలం జాతర్ల వద్ద దెబ్బతిన్న పత్తి పంట



వేమనపల్లి: నీల్వాయివాగు వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు



భీమిని: ఉధృతంగా ప్రవహిస్తున్న కన్నెపల్లి వాగు

- పొంగి పొర్లుతున్న వాగులు
- నీట మునిగిన పంటలు

కడెం(ఖానాపూర్): సోమవారం మధ్యాహ్నం ఎగువ ప్రాంతాల నుంచి 4971 క్యూసెక్కుల వరద నీరు రావడంతో గేటు ఎత్తివేసి 5200 క్యూసెక్కుల నీరు దిగువకు వదిలినట్లు జేఈ శ్రీనాథ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 698.475 అడుగులుగా ఉంది.

ఉప్పొంగిన కడెం నది

బజార్‌హత్నూర్(బోథ్): మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటపొలాలు నీట మునిగాయి. వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. మండలంలోని పలుచోట్ల రోడ్లు వర్షం దాటికి గుంతలమయంగా మారాయి.

ఇచ్చోడ(బోథ్): బజార్‌హత్నూర్ మండలంలోని జాతర్లలో ఆత్రం జంగుకు చెందిన పత్తిపంట నీట మునిగింది. చేతికందిన పంట నీట మునగడంతో రైతు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు.

గ్రామాలు అతలాకుతలం

భీమిని: ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి గ్రామాలు అతలాకుతలమయ్యాయి. పత్తి చేలు నీట మునిగాయి. నెన్నెల, భీమిని, కన్నెపల్లి మండలాల్లో రోడ్లన్నీ నీటిమయమయ్యాయి. వాగులు ఉప్పొంగి రవాణాకు అంతరాయం ఏర్పడింది.

బెల్లంపల్లిలో కుండపోత వర్షం

బెల్లంపల్లి: పట్టణంలో సాయంత్రం గంటకు పైగా భారీ వర్షం కురిసింది. రాంనగర్ బ్రిడ్జి పై నుంచి తొలిసారిగా వరదనీరు పరవళ్లు తొక్కింది. అండర్ బ్రిడ్జి నుంచి రాకపోకలు స్తంభించాయి. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లలో వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

వేమనపల్లిలో భారీ వర్షం

వేమనపల్లి: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు నీల్వాయి ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. రాత్రి వరకు ప్రాజెక్ట్ నిండి మత్తడి నుంచి అలుగు వెళ్లే అవకాశం ఉంది. నీల్వాయి వాగు తాత్కాలిక వంతెనపై నుంచి వరద నీరు ప్రవహించింది.

బెజ్జూర్‌లో...

బెజ్జూర్: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు గర్రెపల్లి పుల్లయ్య, శంకర్, ఇస్తారి, తిరుపతి, సమ్మయ్య, లెండుగురి తిరుమల, కమల ఇళ్లలో నీరు నిలిచింది. మురికి కాలువలను సక్రమంగా చేపట్టక పోవడంతో ఇండ్లలో నీరు చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వంతెన పూర్తయినా తప్పని తిప్పలు



మహ్మదాబాద్ వంతెనపై దిగబడిన లారీ

జన్నారం(ఖానాపూర్): ఇన్ని రోజులు వంతెన పూర్తికాక ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు వంతెన పూర్తయినా ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని మహ్మదాబాద్ వంతెన పూర్తయినా రోడ్డు లేక తాత్కాలికంగా వేసిన మట్టిలో సోమవారం లారీ కూరుకుపోయి ఇబ్బంది ఏర్పడింది. వంతెన వద్ద ఎత్తు ఉండడం, గత పది రోజుల క్రితం బస్సు దిగబడిపోగా పోలీసులు స్పందించి, తాత్కాలికంగా పక్కనే ఉన్న కంకర, మట్టితో చదును చేయించారు. వంతెనపై నుంచి రాకపోకలు ప్రారంభించారు. అధికారులు అటువైపు రాకపోవడంతో అలాగే వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. అయితే సోమవారం మట్టితో వేసిన రోడ్డుపై లారీ దిగబడిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాల్సిన అవసరం ఉంది.

బాసరలో భక్తుల రద్దీ




అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ముథోల్: పవిత్ర పుణ్యక్షేత్రమైన బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారిని సోమవారం భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన పూజలు నిర్వహించి, తమ చిన్నారులకు వేద పండితుల ఆధ్వర్యంలో అక్షరశ్రీకార పూజలు జరిపించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేశారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు : రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇల్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4% నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3% మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



ఇంటి ఎదుట తల్లితో వీరమ్మ



పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పతకాలతో..

క్యారమ్స్‌లో నెంబర్‌...

బెల్లంపల్లి: బెల్లంపల్లి హన్మాన్‌బస్తీకి చెందిన నాగిశెట్టి స్వాతి క్యారమ్స్‌లో అత్యంత ప్రతిభ కనబరుస్తోంది. ఏ స్థాయి పోటీల్లోనైనా విజయం సాధించి ప్రత్యేకతను చాటుతోంది. డిగ్రీ చదువుతున్న స్వాతికి చిన్నతనం నుంచే క్యారమ్స్ అంటే ఇష్టం. బెల్లంపల్లి బజారు ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రమంలో ఆమె క్యారమ్స్ ఆటపై దృష్టి సారించింది. ఆటపై స్వాతి చూపిస్తున్న శ్రద్ధను గమనించిన పీఈటీ రాజ్‌మహ్మద్, కోచ్ రాజన్న క్యారమ్స్‌లో మెలకువలు నేర్పారు. నిత్యం సాధన చేస్తూ ఉత్తమంగా ఆ ఆటలో రాణించడం మొదలుపెట్టింది. 2010లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో ఆమె తొలిసారిగా అరంగేట్రం చేసింది. ఆ పోటీల్లో స్వాతి ప్రతిభ కనబర్చి

చాంపియన్‌షిప్... ఆమె వెనుదిరి... పోటీల్లో పాల్గొ... జాతీయ స్థాయి... జరిగిన పోటీ... 2015లో రామ... స్థాయి క్యారమ్... బర్చింది. ఉత్త... అందించే నగ... క్యారమ్స్ పోటీ... వెలుగొందడమే... చెబుతోంది. ఆ...

సాక్షి ... క్రీడా ర...

- జాతీయస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు
- అంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లే..
- ప్రోత్సాహమందిస్తే ముందుకు..
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

వాళ్లు అడుగుపెడితే మై...

పండినట్లే.. పేదరికాన్ని సవా...

పతకాలు సాధిస్తామని ధీమ...

పేదింటి ఆణిముత్యం

- రాష్ట్ర జూనియర్ కబడ్డీ జట్టులో వీరమ్మ
- పేదరికంలో మగ్గుతున్న ప్రతిభ
- పూట గడవని స్థితిలో కూలీకి

బజార్‌హత్నూర్(బోథ్): బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామం ఓ మారుమూల గ్రామం. ఆ గ్రామంలోని ఒక నిరుపేద ఆదివాసీ గిరిజన కుటుంబంలో గొడం కిషన్, లక్ష్మీ దంపతుల ఐదవ సంతానమే వీరమ్మ. కిషన్ పాలేరుగా పనిచేస్తుండగా తల్లి లక్ష్మీ ఐకేపీలో వీవోగా పని చేస్తోంది. 2016 జనవరి 7నుంచి 9వరకు జాతర్లలో జరిగిన రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్ రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల్లో వీరమ్మ ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ జట్టుకు క్యాప్టెన్‌గా అత్యుత్తమ క్రీడానైపుణ్యంతో అల్‌రౌండ్ ప్రతిభతో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపింది.

దీనస్థితి..

వీరమ్మ ప్రస్తుతం డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఆరో తరగతి వరకు వర్తమన్నూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో, ఏడో తరగతి నుంచి పదోతరగతి వరకు మండలంలోని మాడగూడా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతుంగా పీఈటీగా విధులు నిర్వహిస్తున్న కరుణ, వీరమ్మలోని నైపుణ్యాన్ని గుర్తించారు. మెలకువలు నేర్పించారు. జాతర్లలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ గోపాల్ వీరమ్మకు మెలకువలు నేర్పి జిల్లాలోనే కబడ్డీ క్రీడలో అత్యుత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్దారు. కానీ ఆమె ప్రాక్టీస్ చేయడానికి మండలంలో వసతులు లేవు. కనీసం ఇల్లుకూడా లేని వీరమ్మ అప్పు చేసి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తోంది. 2014లో ఉత్తమ క్రీడాకారిణి అవార్డుతో రూ.10వేల నగదు తప్ప ఇప్పటి వరకు ప్రభుత్వం ఆదుకోలేదని ఆమె తల్లితండ్రులు వాపోతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలో ప్రీమియర్ ప్రో కబడ్డీ టోర్నమెంటులో బెల్లంపల్లి బుల్స్ సీనియర్ జట్టు క్యాప్టెన్‌గా వ్యవహరించింది. మందమర్రి వెళ్లడానికి చార్జీలకు బజార్‌హత్నూర్ ఎస్సై ఆకుల శ్రీనాథ్ రూ.2వేలు నగదు అందించారు. 2016లో రాష్ట్ర గ్రామీణ క్రీడలు జరిగాయి. ఈ పోటీల ప్రారంభంలో ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే బాపురావు వీరమ్మచేత టార్చి పట్టించారు.

ఆల్‌రౌండర్..


వీరమ్మ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సభ్యులు 2016 జనవరి 23, 24న గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో జరిగిన జాతీయ గ్రామీణ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు వీరమ్మను ఆల్‌రౌండర్‌గా ఎంపిక చేశారు. ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర జట్టు క్వార్టర్ ఫైనల్ చేరుకునేందుకు కృషి చేశారు.

జాతీయ జట్టుకు ఎంపికవడమే లక్ష్యం..

నా తల్లితండ్రులు వ్యవసాయ కూలీలు. నాకున్న ప్రతిభతో జాతీయ కబడ్డీ జట్టుకు, ప్రో కబడ్డీ జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. కానీ నా ఆర్థిక పరిస్థితులు నా లక్ష్యాన్ని వెనక్కి నెట్టుతాయేమోనని భయంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధుల మద్దతు ఉంటే నా ఆశయం నెరవేరుతుంది.

– గొడం వీరమ్మ, రాష్ట్ర జూనియర్ కబడ్డీ క్రీడాకారిణి

జాతీయ స్థాయి నుంచి ఆటోవాలా..



ఆటోనడుపుతున్న జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్

కాసిపేట(బెల్లంపల్లి): ఆరుసార్లు జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొని చివరకు ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు కొండ శ్రీనివాస్. కాసిపేట మండలం సోమగూడెంకు చెందిన శ్రీనివాస్ వాలీబాల్‌లో ఆరుసార్లు జాతీయ స్థాయిలో ఆడాడు. 1995– 96లో సబ్ జూనియర్ నేషనల్స్, 96– 97లో జూనియర్ నేషనల్స్, 98– 99లో జూనియర్, స్కూల్ నేషనల్స్, 99– 2000 సీనియర్ నేషనల్స్, 2001 యూత్ నేషనల్స్‌లో శ్రీనివాస్ పాల్గొని పలు బహుమతులు అందుకున్నాడు. ముంబాయి ఓఎన్‌జీసీ, నాగపూర్ ఏజీ, నాగపూర్ పోలీస్ క్లబ్‌ల తరుపున శ్రీనివాస్ జాతీయస్థాయిలో రాణించాడు. హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటున్న క్రమంలో 1998లో గుండె సంబంధిత వ్యాధి రావడంతో ఆపరేషన్ చేసి పేస్‌మేకర్ అమర్చారు. ఖర్చు ప్రభుత్వమే భరించినప్పటికీ తిరిగి 2007లో సొంత ఖర్చులతో ఫేస్‌మేకర్ చేయించుకోవాల్సి వచ్చింది. ఫేస్‌మేకర్ ఉన్నా నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. పోలీస్ సెలక్షన్‌లో ఎంపికైనప్పటికీ మెడికల్ టెస్ట్‌లో తొలగించారు. అంతకు ముందు జాబ్ ఆఫర్లు ఇచ్చిన కంపనీలు ప్రస్తుతం ముందుకు రావట్లేదని శ్రీనివాస్ వాపోతున్నాడు. ప్రభుత్వం ఆదుకోక ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.

చికిత్స అనంతరం ఆడించారు



1997లో గుండె సంబంధిత వ్యాధితో చికిత్స చేయించుకున్నా. పేస్‌మేకర్ అమర్చడంతో ఆటకు పనికిరావు అంటూ శాప్ హాస్టల్ నుంచి తొలగించారు. అయినా ఆ తర్వాత నాలుగు నేషనల్స్ ఆడించారు. కానీ ప్రభుత్వం తరుపున ఎలాంటి సహాయం అందించలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

– కొండ శ్రీనివాస్, క్రీడకారుడు

క్రీడాకారుల పరిశ్రమ చెను...

- జాతీయ క్రీడాకారులను తయారు చేసిన రిటైర్డ్ పీఈటీ
- గురుకృప స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా నిత్యం క్రీడాకారులకు శిక్షణ

చెన్నూర్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెన్నూర్ క్రీడలకు పెట్టింది పేరు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ ఒకటేమిటి ఇలా అన్ని క్రీడాల్లో చెన్నూర్‌కు చెందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ పీఈటీ కారెంగుల రామయ్య తన 40 సంవత్సరాల క్రీడా ప్రస్థానంలో వందలాది మంది క్రీడాకారులను తయారు చేశారు. జాతీయ స్థాయి క్రీడలంటే తెలియని రోజుల్లో జిల్లాకు జాతీయ స్థాయి క్రీడాకారులను అందజేసిన ఘనత రామయ్యకే దక్కుతుంది. రామయ్య ఆధ్వర్యంలో చెన్నూర్‌లో లెక్కలేనన్ని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. గత ఏప్రిల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ లీగ్ పోటీల విజయవంతానికి అహర్నిశలు కృషి చేశారు. ఎన్నో సన్మానాలు, సత్కారాలను అందుకున్నాడు. రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందినప్పటికీ నేటికీ ఆయన మైదానాన్ని వీడలేదు. ప్రతీ రోజు ఉదయం 5 గంటలకే మైదానంలో వ్యాయామం చేయడం, విద్యార్థులకు మెలకువలు నేర్పడం ఆయన దిన చర్య.

సేవా కార్యక్రమాలు...

ఏ ఉద్యోగి అయినా ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి తీసుకుంటారు. రామయ్య ఉద్యోగ విరమణ పొందారు కానీ. నిరంతరం క్రీడాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నారు. గత ఏడాది పట్టణానికి చెందిన కేవీఎం ప్రకాశ్‌రావు నేతృత్వంలో రామయ్య, గురుకృప స్పోర్ట్స్, వెల్ఫేర్ అసో... చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక... పాఠశాల మైదానంలో నిత్యం వివిధ పాఠశా... విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. క్రీడ... నిరుపేద విద్యార్థులను గుర్తిస్తున్నారు. అసో... వారికి నగదు, క్రీడా సామగ్రిని అందజేస్తూ... ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారు.

రామయ్య శిక్షణలో జాతీయ స్థాయి క్రీడ...

కారెంగుల రామయ్య వద్ద శిక్షణ పొంది రాష్ట్ర... క్రీడా పోటీల్లో రాణించి వివిధ శాఖల్లో ఉద్యో... న్నారు. చెన్నూర్ పట్టణానికి చెందిన మల్లేశ్,... పోటీల్లో రాణించాడు. స్పోర్ట్స్ కోటాలో మిల... దారుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. సీనియ... వాలీబాల్‌తో కుస్తీ పోటీల్లో రాణించి పోలీసు... ప్రస్తుతం ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నా... లవాడలో జిల్లా పరిషత్ పాఠశాలలో పీఈటీ... మల్లేశ్, టెబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో... జంజర్ల సంతోష్ పరుగుపందెంలో జాతీయ... రాణించాడు. ప్రైవేట్ పాఠశాలలో వ్యాయామ... గా చేస్తుండగా నరేశ్ అనే క్రీడాకారుడు రైల్వే... పని చేస్తున్నాడు. ఇలా చాలా మంది క్రీడాకా... శాఖల్లో పని చేస్తున్నారు.

...వన్ స్వాతి

...ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఆటలో ...గి చూడలేదు. మూడుసార్లు జాతీయస్థాయి ...ని సత్తా చాటింది. 2012లో ఢిల్లీలో జరిగిన ... పోటీల్లో పాల్గొనగా, 2013లో కోల్‌కత్తాలో ...లో పాల్గొని బహుమతులు గెలుచుకుంది. ...నాథపురం (తమిళనాడు)లో జరిగిన జాతీయ ...్స్ పోటీల్లో స్వాతి పాల్గొని ప్రతిభ కన...మ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ...దు పురస్కారాన్ని స్వాతి అందుకుంది. ...టీల్లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణిగా ... తన ఆశయమని స్వాతి సగౌరవంగా ...మె కోరిక నెరవేరాలని కోరుకుందాం.



స్వాతి, జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణి

సత్తా ఉన్నా.. ఆదరణ కరువు

వేమనపల్లి(బెల్లంపల్లి): వేమనపల్లి మండలం కొత్తపల్లికి చెందిన పదిరే సురేష్‌కు విశేష ప్రతిభ ఉన్నా.. పేదరికం అడ్డ వస్తోంది. సురేష్ కుంగ్‌ఫూ, కరాటే, పరుగుపందెంలో పతకాల పంట పండిస్తున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా క్రీడల్లో రాణిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

సురేష్ సాధించిన పతకాలు...

- 2013 అక్టోబర్‌లో ఢిల్లీలోని లోహియానగర్‌లో టిట్ కునే డో నేషనల్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీలో గోల్డ్‌మెడల్.
- 2012 నవంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించిన గుపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్.
- 2013 మార్చిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్లాక్‌బెల్ట్ స్పారింగ్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించాడు.
- జైహింద్ క్లబ్ ఆధ్వర్యంలో 2015లో చెన్నూర్‌లో నిర్వహించిన టైగర్‌ఫిస్ట్ కుంగ్‌ఫూ కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్.
- ఈయేడాది ఫిబ్రవరిలో కరీంనగర్‌లో నిర్వహించిన టామె కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్.
- 2010 విజయవాడలో నిర్వహించిన 8 కిలోమీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు.
- 2014లో ఆదిలాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం.
- తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2014లో నిర్వహించిన పరుగుపందెంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాడు.



కరాటే విన్యాసాలు చేస్తున్న సురేష్



పొలం దున్నుతున్న పదిరే సురేష్

...సత్తాలు..

...దానం మురిసిపోతుంది. సాధన చేస్తే విజయాలు వెతుక్కుంటూ వస్తాయి. బరిలోకి దిగితే పతకాల పంట ...ల్ చేస్తూ క్రీడల్లో ప్రతిభకనబరుస్తున్న అజేయులు ఉమ్మడిజిల్లా క్రీడాకారులు. కాస్త ప్రోత్సాహమందిస్తే మరిన్ని ...గా చెప్తున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పేదింటి ఆణిముత్యాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

...న్నూర్

...సియేషన్ ఏర్పాటు ...ప్రభుత్వ ఉన్నత ...లలకు చెందిన ...ల్లో రాణిస్తున్న ...సియేషన్ ద్వారా ...క్రీడాకారులకు

...కారులు..

...్ర, జాతీయ స్థాయి ...్యగాలు చేస్తు ... జాతీయ స్థాయి ...టరీలో హవల్ ...దార్ క్రీడాకారుడు, ... శాఖలో ...ు. కోటపల్లి దేవు...గా పని చేస్తున్న ...్ రాణించాడు. ... స్థాయిలో ...ు ఉపాధ్యాయుడి ...లో పోలీసుగా ...రులు వివిధ




చెన్నూర్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న రామయ్య

శ్వాస ఉన్నంత వరకు సేవలందిస్తా..

నా జీవితం క్రీడలతోనే ప్రారంభమైంది. 'ఉద్యోగ విరమణ పొందారు మైదానానికి ఎందుకు చక్కగా రెస్ట్ తీసుకోండి' అని అందరూ అంటుంటారు. నేను రిటైర్డ్ అయ్యానని అనుకోవడం లేదు. నా శ్వాస ఉన్నంత వరకు నాకు రిటైర్డ్‌మెంట్ లేదు. సాధ్యమైనంత వరకు జిల్లాలో చెన్నూర్ పేరును పదిలంగా ఉంచడమే నాలక్ష్యం.

– కారెంగుల రామయ్య, గురుకృప స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, రిటైర్డ్ పీఈటీ చెన్నూర్



ఆల్‌రౌండర్.. వినాయక్

- క్రికెట్‌లో రాణిస్తున్న భైంసా విద్యార్థి
- నేషనల్ మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రతిభ

భైంసా(ముథోల్): భైంసా పట్టణం పురాణబజార్ గల్లీకి చెందిన ముత్యప్‌వార్ వినాయక్ బాల్యంలో చెక్క బ్యాట్‌తో క్రికెట్ ప్రస్థానాన్ని మొదలెట్టాడు. ప్రస్తుతం నేషనల్ లెవల్‌లో రాణిస్తున్నాడు. మహిపాల్–ఉమారాణి దంపతుల కుమారుడు వినాయక్ చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. మహిపాల్ భైంసాలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. తన కొడుకు క్రికెట్‌పై ఆసక్తి కనబర్చడంతో ప్రోత్సహించాడు. భైంసా చుట్టూ నిర్వహించే టోర్నమెంట్‌కు తీసుకు వెళ్లేవాడు. చిన్నతనంలో మ్యాచ్‌లు చూసి ఆసక్తి పెంచుకున్న వినాయక్ ప్రస్తుతం ఇంటర్ చదువుతూ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు.

అండర్–17లో..

ఇటీవలే ముంబాయిలో అండర్–17 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆల్ ఇండియా ఐసీఎస్ఈ అండ్ ఐఎస్ఈ మీట్ నిర్వహించారు. టీ 20 టోర్నమెంట్‌లో గుంటూరు, విజయవాడ, హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ బృందంలో భైంసా పట్టణానికి చెందిన వినాయక్ సైతం ఉన్నాడు. పోటీల్లో ఈ బృందం మూడో స్థానంలో నిలిచింది. భైంసా పట్టణానికి చెందిన వినాయక్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటికే ఈ క్రీడాకారుడు పలుమార్లు మ్యాన్‌ఆఫ్‌ది పతకాలు అందుకున్నాడు.

ఆల్‌రౌండర్‌గా..

క్రికెట్‌లో ఆల్‌రౌండర్ ప్రతిభతో వినాయక్ రాణిస్తున్నాడు. స్పిన్నర్‌గా వికెట్‌లు తీయడంలో దిట్ట. బ్యాటింగ్‌లోనూ పరుగులు రాబడుతున్నాడు. పాఠశాల స్థాయిలోనే క్రికెట్‌పై ఆసక్తితో ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాణించి రీజనల్ టోర్నమెంట్‌లోనూ పాల్గొన్నాడు. రీజనల్ స్థాయిలోనూ ప్రతిభకనబర్చిన వినాయక్ నేషనల్ టోర్నమెంట్‌లలో పాల్గొంటున్నాడు. క్రికెట్‌లో మరింత కష్టపడి రాణిస్తానని చెబుతున్నాడు. హెచ్‌సీఏ వన్‌డే లీగ్స్‌లోనూ ప్రతిభ కనబరుస్తున్నాడు.



క్రికెట్‌లో మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ కప్‌తో వినాయక్(ఫైల్)

తెలంగాణ తరఫున ఆడుతా..



ఎప్పటికైనా తెలంగాణ తరఫున నేషనల్ టీంలో క్రికెట్ ఆడుతాను. ఆ కళతోనే ముందుకు వెళ్తున్నాను. ఇండియా టీంలో సురేశ్‌రైనా అంటే ఎంతో ఇష్టం. క్రికెట్‌మ్యాచ్‌లు ఉంటే కచ్చితంగా చూస్తాను. హైదరాబాద్‌లో నేషనల్ మ్యాచ్‌లు జరిగిన టీ20లు జరిగిన, ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్న నేరుగా గ్రౌండ్‌కు వెళ్తా. అక్కడ ఇండియా ప్లేయర్స్‌ని కలువాలని అనుకుంటాను. కానీ సెక్యూరిటీ అనుమతించడం లేదు. ఎప్పటికైనా దేశం కోసం క్రికెట్ ఆడడమే నా లక్ష్యం. – ముత్యప్‌వార్ వినాయక్



కళా'విహీన' వేదిక

- అపరిశుభ్రంగా పరిసరాలు
- ఆరుబయటే వంటలు

బెల్లంపల్లి : బెల్లంపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన సింగరేణి కళావేదిక అసౌకర్యాలకు నిలయంగా మారింది. కార్మిక కుటుంబాల సౌకర్యార్థం నిర్మించిన కళావేదికలో సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎత్తివేతకు గురైన పాత ఆటోగ్యారేజ్ స్థానంలో ఫంక్షన్ల నిర్వహణకు ఎనిమిదేళ్లక్రితం కళావేదిక నిర్మించారు. కొన్నాళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు కాలిపోయి అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఫ్యాన్లు కూడా అంతంత మాత్రం గానే ఉన్నాయి. ఇక అంతర్భాగం వేదిక ప్రాంతంలో బూజుపట్టి ఉంటోంది. ఆబూజును తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఫంక్షన్ల నిర్వాహకులు కూలీ లను పెట్టి శుభ్రం చేయిస్తుండటం గమనార్హం.

కార్మికులకు రూ.4వేలు అద్దె

సింగరేణి కళావేదికలో కార్యక్రమాల నిర్వహణకు యాజమాన్యం కార్మికులు, కార్మికేతరులకు వేర్వేరుగా అద్దె వసూలు చేస్తోంది. కార్మికులు ఒకరోజుకు కళావేదికను బుక్ చేసుకుంటే రూ. 4వేలు, కార్మికేతరులు రూ.6వేల చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంటుంది. వీటితోపాటు డిపాజిట్ రూ.3వేలు ముందస్తుగానే ముట్టజెప్పాలి. సింగరేణి కళావేదికలో ప్రతినెల 5 నుంచి 10 వరకు ఫంక్షన్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది.పెళ్లిళ్ల సీజన్‌లో మాత్రం నెలకు గరిష్టంగా 15వరకు శుభకార్యాలు జరుగుతున్నాయి.

పరిసరాలు అపరిశుభ్రం

కళావేదిక ఆవరణలో పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి. లోపలిభాగంలో పిచ్చి మొక్కలు పెరిగి చిత్తడిగా మారింది. వీటిని తొలగించకపోవడంతో విషసర్పాలు, క్రిమికీటకాలు కళావేదిక ప్రాంగణంలో నిత్యకృత్యంగా సంచరిస్తున్నట్లు కార్మికులు పేర్కొంటున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలను సరిగా శుభ్రం చేయించకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి. భోజనం చేసిన తర్వాత చేతులు కడుక్కునేందుకు వాష్‌బేషిన్లు కూడా సరిగాలేవు. నీళ్లన్నీ అందులోనే స్థిరంగా నిలిచి ఉంటున్నట్లు కార్మికులు, నిర్వాహకులు చెబుతున్నారు.



సింగరేణి కళావేదిక ముఖద్వారం



గోడలు లేని వంట గది

ఆరుబయటే వంటకాలు

సరైన వంటగది లేకపోవడంతో షెడ్డు కిందనే వంటలు చేయాల్సి వస్తోంది. గాలివీచినా, వర్షం కురిసినా వంటలు పాడై పోతున్నాయని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ ప్రహరీ నిర్మించాల్సి ఉండగా శ్రద్ధ పెట్టడం లేదు. కళావేదికలో మెరుగైన వసతులు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. కార్మిక సంఘాలు కూడా ఈ విషయంలో పట్టించుకోకపోవడం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు. ప్రైవేట్ ఫంక్షన్‌హాళ్ల కన్నా అద్దె కాస్తా తక్కువగా ఉండటంతో అరకొర వసతులు, అపరిశుభ్రంగా ఉన్నా కళావేదికలోనే అనివార్యంగా కార్మికులు, కార్మికేతరులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ ఫంక్షన్‌హాళ్లకు దీటుగా సింగరేణి కళావేదికలో సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా యాజమాన్యం సానుకూలంగా స్పందించి వసతులు కల్పించాలని కార్మిక వర్గం కోరుతోంది.

ఇలా చేస్తే సరి

- కళావేదికలో రోజువారీగా శుభ్రత పాటించాలి.
- పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలి.
- అంతర్భాగంలో విద్యుత్ దీపాలను అమర్చాలి.
- ఫ్యాన్లు సరిపడా ఏర్పాటు చేయాలి.
- వేదిక భాగంలో పేరుకుపోయిన బూజును ఎప్పటికప్పుడు దులిపే చర్యలు తీసుకోవాలి.
- వంటగది నిర్మించి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలి.
- వినియోగించిన పేపర్‌ప్లేట్లు, గ్లాసులను ఏరోజుకారోజు డంపింగ్ యార్డుకు పంపించాలి.
- డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలి.
- కళావిహీనంగా ఉన్న కళావేదికకు రంగులు వేయించి ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి.

న్యూస్ బాక్స్

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



గదిని పరిశీలిస్తున్న అధికారులు

రామకృష్ణాపూర్(చెన్నూర్): అక్టోబర్ 5న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం ఏరియా అధికారులు పరిశీలించారు. ఎస్‌వోటూ జీఎం కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారుల బృందం మందమర్రి ఏరియాలోని ఆర్‌కే1ఏ గని, ఏరియా ఆసుపత్రి, ఆర్‌కె ఓపెన్‌కాస్టు గనులలో పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లకోసం గదులను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చే కార్మికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీజీఎం పర్సనల్ గోవిందరాజు, డీవైసీఎంవో కిషన్ రావు, ఓసీ మేనేజర్ వెంకటేశ్వర్లు, డీవైపీఎం జగదీశ్వర్, సంక్షేమాధికారి సత్యబోస్ తదితరులు పాల్గొన్నారు.

30న హెచ్‌ఎంఎస్ సమావేశం

శ్రీరాంపూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ డివిజన్ హెచ్‌ఎంఎస్ కార్యకర్తల సమావేశం ఈ నెల 30న నిర్వహించనున్నట్లు బ్రాంచి ఉపాధ్యక్షుడు పేరం రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నస్పూర్ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ అధ్యక్షుడు సముద్రాల వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గనులపై హెచ్‌ఎంఎస్ నిరసన

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఏడు రోజుల పని విధానాలకు వ్యతిరేకంగా హెచ్‌ఎంఎస్ నాయకులు సోమవారం గనులపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడురోజుల పనివిధానం వల్ల కార్మికులకు ఓటీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వేజ్‌బోర్డు చర్చల్లో కూడా తమ సంఘం నాయకులు యాజమాన్యం ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. ఆయా గనులపై జరిగిన కార్యక్రమాల్లో ఆయా యూనియన్ బ్రాంచి సెక్రెటరీ తిరుపతిగౌడ్, అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్, నాయకులు వినయ్‌కుమార్, కరీముల్లా, శ్రీనివాస్, పొగాకు రమేశ్, హన్మంతరావు, సంపత్ పాల్గొన్నారు.

గెలిచిన సంఘాలతోనే కార్మికులకు నష్టం

హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్



మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్

శ్రీరాంపూర్(మంచిర్యాల): గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇప్పటి వరకు గెలిచిన ఏఐటీయూసీ, టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీ సంఘాలతో కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందని హెచ్‌ఎంఎస్ శ్రీరాంపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు పేరం రమేశ్ అన్నారు. ఆర్కే 6 గనిపై సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ నాడు వారసత్వ ఉద్యోగాలను ఏఐటీయూసీ పోగొడ్తే నేడు ఇస్తామని నమ్మించి టీబీజీకేఎస్ మోసం చేసిందన్నారు. కేవలం అధికారం కోసం తప్ప వారికి కార్మికుల సమస్యలు ఏమాత్రం పట్టడం లేదన్నారు. టీబీజీకేఎస్ నాయకులకు కార్మికుల హక్కులు, చట్టాలపై ఏమాత్రం అవగాహన లేదన్నారు. ఐదు సంవత్సరాలుగా అనేక అవినీతి పనులకు ఒడిగట్టిందన్నారు. ఇప్పుడు గుర్తింపు సంఘం ఎన్నికలు వచ్చే సరికి కార్మికులను ప్రలోభపెట్టడానికి ఎమ్మెల్యేలను, ఎంపీలను రంగంలోకి దింపుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో వారిఅడ్రస్ గల్లంతు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మరోసారి టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయూనియన్ బ్రాంచి అధికార ప్రతినిధి ఎం.రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ తిరుపతిగౌడ్, నాయకులు పొగాకు రమేశ్, కందికట్ల శ్రీనివాస్, వినయ్‌కుమార్, కొమ్ము వెంకన్న, హన్మంతరావు పాల్గొన్నారు.

రక్షణ విషయంలో రాజీ పడవద్దు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం పీవీ సత్యనారాయణ

శ్రీరాంపూర్(మంచిర్యాల): గనుల్లో రక్షణ విషయంలో రాజీపడవద్దని శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం పీవీ సత్యనారాయణ అన్నారు. కొత్తగా జీఎంటీలుగా విధుల్లో చేరిన వారికి శ్రీరాంపూర్ ఎంవీటీసీ కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ 12 రోజుల పాటు నిపుణులతో ఇవ్వనున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్పత్తితో పాటు గనుల్లో రక్షణ చర్యలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. బొగ్గు ఉత్పత్తిలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకోవాలన్నారు. పనిలో మెళకువలు నేర్చుకుంటే మంచి గుర్తింపు వస్తుందన్నారు. విధి నిర్వాహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దన్నారు. చిన్నచిన్న పొరపాట్లు కూడా పెద్ద ప్రమాదాలకు కారణం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ విజయభాస్కర్, ఏజీఎం ఫణి పాల్గొన్నారు.

కార్మికులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

ఎస్‌వోటూ జీఎం వెంకటేశ్వర్లు

కాసిపేట(బెల్లంపల్లి): సింగరేణిలో అక్టోబర్ 5న నిర్వహించనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎస్‌వోటూ జీఎం కె.వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం మందమర్రి ఏరియా కాసిపేట గనిలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, సంబంధిత అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిజీఎం(పర్సనల్) గోవిందరాజు, గని మేనేజర్ సైదులు, డీవైపీఎం జగదీశ్వర్, సీనియర్ పీవో మైత్రేయ బంధు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు గదులు పరిశీలిస్తున్న అధికారులు

గుర్తింపుపై గురి

రంగంలోకి రాజకీయ పార్టీలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ఎన్నికలపై రాజకీయ పార్టీలు గురిపెట్టాయి. అక్టోబర్ 5న ఎన్నికల జరిపేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. టీఆర్‌ఎస్, కాంగ్రెస్, వామ పక్షాలు, టీడీపీ పార్టీల నాయకులు ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా, సింగరేణి పరిశ్రమలో సైతం టీఆర్‌ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. 2012లో సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమం తుది దశకు చేరుకోవటం, తెలంగాణ సెంటిమెంట్ కలిసి రావటంతో కార్మిక వర్గం ప్రాంతీయ సంఘమైన టీబీజీకేఎస్‌కు పట్టం కట్టారు. తదనంతం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ వాదం తోడు కావటం, ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి గనులలో పని చేస్తున్న 60 వేలకు పైగా కార్మిక కుటుంబాలు టీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలు ఉన్నాయి. వాటి పరిధిలో నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాలున్నాయి. అందులో పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి టీఆర్‌ఎస్‌లో చేరారు. దీంతో సింగరేణి గనుల ప్రాంతాల్లో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది ఉన్నారు. సత్తుపల్లి నుంచి మాత్రం టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టీఆర్‌ఎస్ గత ఆదివారం హైదరాబాద్‌లో సమావేశమై ఎంపీలకు ఏరియాల వారీగా బాధ్యతలు అప్పగించింది. 18న హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి బలరాం నాయక్ తదితరులు సింగరేణిలో భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.

గుర్తింపు సమరం

ఎన్నికల రీజియన్ కో ఆర్డినేటర్ల ఎంపిక

సింగరేణి(కొత్తగూడెం): అక్టోబర్ 5 సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం రీజియన్ కో ఆర్డినేటర్లను ఎంపిక చేసింది. కొత్తగూడెం రీజియన్ కో ఆర్డినేటర్‌గా కేవీ రమణమూర్తిని, రామగుండం రీజియన్ కో ఆర్డినేటర్‌గా విజయపాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ కో ఆర్డినేటర్‌గా రాఘవులును ఎంపిక చేసినట్లు డైరెక్టర్(పా, ఫైనాన్స్) జె పవిత్రన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం జీఎం కేవీ రమణమూర్తి, ఎస్‌ఓటూ జీఎం శాలెంరాజు, ఏజీఎం పర్సనల్ సాల్మన్, పర్సనల్ ఆఫీసర్ సలీం, ఐటీ మేనేజర్ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

రిజిస్టర్డ్ కార్మిక సంఘాలివే..

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ అయిన కార్మిక సంఘాల నుంచి 2016 నవంబర్‌లో లీగల్ డాక్యుమెంట్లు, వార్షిక నివేదికలను రీజినల్ లేబర్ కమిషనర్ స్వీకరించారు. దాని ప్రకారం 17 కార్మిక సంఘాలను రిజిస్టర్డ్ కార్మిక సంఘాలుగా ప్రస్తుత సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ గుర్తించారు. ఆ సంఘాలకే పోటీ చేసే అవకాశం ఉండటంతో సంఘాల నాయకులతోనే ఎన్నికలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు.

ఐఎన్‌టీయూసీకి మూడు అనుబంధ సంఘాలు

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో మూడు సంఘాలు పనిచేస్తున్నాయి. సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి.నం : ఇ–755), సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రి.నం. : 2064), రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (రి. నం.: 491)లకు రిజిస్ట్రేషన్ నంబర్లు వేర్వేరుగా ఉండడంతో మూడు సంఘాలకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

సంఘాల వివరాలు ఇలా ఉన్నాయి.

- సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–755)
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్: 7)
- సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : 2064)
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్: ఇ–1714)
- గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : బి–921)
- సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–468)
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–171)
- సింగరేణి మైనర్స్ అండ్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–165)
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1820)
- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–121)
- ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1852)
- సింగరేణి గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఎ–885)
- సింగరేణి కాలరీస్ ఫిల్లర్స్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1463)
- రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌టీయూసీ, రిజిస్ట్రేషన్ నంబర్ : 491)
- సింగరేణి ఐక్య గని కార్మిక సంఘం (ఏఐసీటీయూ, రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1154)
- శ్రామికశక్తి గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1109)
- తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–2913)

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాడుతుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్సార్పీ–3 గని గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గనులు ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కార్మికులను కోరారు. తాడిచర్ల–1, 2 గనులను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం, టీబీజీకేఎస్ యూనియన్‌లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ సంఘాలు గెలిస్తే తాడిచర్ల ఓసీలతో పాటు, అనిశెట్టిపల్లి, పునుకుడు చెలక, పెనగడప ఓసీలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వానికి సహకరిస్తాయని విమర్శించారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే–7 గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికుల 30శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సార్పీ, ఐకే బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, నాయకులు వీరమల్లు, కలవేణ శ్యాం, వేణుమాధవ్, మురళీచౌదరి, సారెందర్, మల్లికార్జున్, చక్రపాణి, శ్రీను, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కబడ్డీ విజేత కాగజ్‌నగర్ జట్టు

మందమర్రి(చెన్నూర్): పట్టణంలోని ప్రాణహిత కాలనీ(షిర్కే)లో టీఆర్‌ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం అధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండలివారు అదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కాగజ్‌నగర్ జట్టు విజేతగా నిలిచింది. జిల్లాలోని మందమర్రి, శ్రీరాంపూర్, నెన్నెల, కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, లక్సెట్టిపేటల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో కాగజ్‌నగర్ వర్సెస్ నెన్నెల జట్టు తలపడగా కాగజ్‌నగర్ జట్టు 17/12 పాయింట్లతో గెలుపొందింది. విజేత జట్టుకు ఎస్సై ప్రదీప్‌కుమార్ రూ.5వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. యువతను ఉత్సాహపరిచే విధంగా క్రీడలను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బట్టు రాజ్‌కుమార్, తోట సురేందర్, బత్తుల శ్రీనివాస్, రమేష్, రవి, సాంబయ్య, షిర్కే యూత్ సభ్యులు పాల్గొన్నారు.



రైల్వే ఫ్లైఓవర్ త్వరగా చేపట్టాలి

- చలో కలెక్టరేట్‌కు తరలిన బీజేపీ నేతలు
- రామకృష్ణాపూర్ నుంచి మంచిర్యాలకు పాదయాత్ర
- కలెక్టర్‌కు వినతి

రామకృష్ణాపూర్(చెన్నూర్): రామకృష్ణాపూర్‌లో రైల్వేఫ్లైఓవర్ త్వరగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు సోమవారం 'చలో కలెక్టరేట్'కు తరలివెళ్లారు. పట్టణంలోని బీజోన్ చౌరస్తా నుంచి పాదయాత్రగా మంచిర్యాలకు బయలుదేరారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరుముల్ల పోశం ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర ప్రారంభమైంది. భగత్‌సింగ్‌నగర్, విఠల్‌నగర్, క్యాతనపల్లి, గద్దెరాగడి మీదుగా మంచిర్యాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరై నాలుగేళ్ల గడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. భూసేకరణ సర్వే సైతం తూతూమంత్రంగానే చేపట్టారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు తరలిన నాయకులకు మహిళలు మంగళహారతులు పట్టారు. పట్టణ ఎస్సై ప్రేంకుమార్, రెండో ఎస్సై దేవిదాస్‌ల నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారి వేణుగోపాల్, నాయకులు గుత్తుల ప్రసాద్, పూర్ణచందర్, కోల శ్రీనివాస్, ఆర్నె సతీష్, శ్రీధర్‌రెడ్డి, బత్తుల నరేష్, శెట్టి రమేష్, కళాధర్, నవీన్, కుమ్మరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న బీజేపీ నాయకులు

ఆగమేఘాల మీద సర్వే

నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్న రామకృష్ణాపూర్ రైల్వేఫ్లైఓవర్ నిర్మాణంపై ఎట్టకేలకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సోమవారం ఆగమేఘాల మీద అంచనా పనుల్లో నిమగ్నమయ్యారు. ఫ్లైఓవర్‌కు సంబంధించి కేటాయించిన 8.20 ఎకరాల భూమిలో భూములు కోల్పోతున్న వారి ఆస్తుల వివరాలను సేకరించారు. ఎవరెవరు ఏమేమి కోల్పోతున్నారన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలనలోకి తీసుకున్నారు. సదరు భూముల్లో చెట్లు, నిర్మాణాలు, ఇతర కట్టడాలు, పంటలు ఏవేవి ఉన్నాయనేది రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. వీటి విలువ ఎంత ఉంటుందో అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయా శాఖల అధికారులు విలేకరులకు వెల్లడించారు. సర్వేలో పాల్గొన్న వారిలో ఆర్‌అండ్‌బీ డీఈ బావు సింగ్, జేఈ రమేష్, పంచాయతీ రాజ్ డీఈ సాంబిరెడ్డి, ఏఈ రాజేశ్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారులు తిరుపతి, కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ రమేష్, ఫోర్‌మెన్ పాపాలాల్ క్యాతనపల్లి సర్పంచ్ జాడిశ్రీనివాస్, వైఎస్‌ఆర్‌సీపీ గోపతిరాజయ్య, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – అర్జున్‌రెడ్డి
మయూరి – నేనే రాజు నేనే మంత్రి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
అర్జున్‌రెడ్డి

మాటలతో మభ్యపెడుతున్న సీఎం

- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

దండేపల్లి: సీఎం కేసీఆర్ ప్రజలను మాటలతో మభ్యపెడుతూ మూడేళ్ల పదవీ కాలం గడిపారని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు విమర్శించారు. మండలంలోని వెల్గనూర్‌లో సోమవారం నిర్వహించిన గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించామని తెలిపారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



వెల్గనూర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న ప్రేంసాగర్‌రావు

కార్యక్రమంలో గూడెం పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ మండల నాయకుడు గడ్డం త్రిమూర్తి, ఎంపీటీసీ బిల్లకూరి లక్ష్మీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు బిల్లకూరి శంకరయ్య, చెన్నయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ర్యాలీ

మంచిర్యాలస్పోర్ట్స్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలో నేడు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.

గుట్కా విక్రేతలపై కేసు నమోదు

నస్పూర్: శ్రీరాంపూర్ కొత్తరోడ్‌లో నిషేధిత గుట్కాలు విక్రయిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రవిప్రసాద్ తెలిపారు. సోమవారం కొత్తరోడ్‌లోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించి గుట్కా, అంబార్ అమ్ముతున్న సముద్రాల బాపూజీ, కోడూరి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిషేధిత గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నెన్నెల ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలక్రైం: అకారణంగా నెన్నెల ఎంపీటీసీ బానోత్ గోపాల్‌పై చెయి చేసుకున్న ఎస్సై భూక్యా చందులాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ (లంబాడ హక్కుల పోరాల సమితి) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీసీపీ జాన్‌వెస్లీకి వినతిపత్రం అందజేశారు. బాధితుడు గోపాల్ మాట్లాడుతూ మహిళపట్ల అసభ్యకరంగా మాట్లాడుతుంటే ప్రశ్నించినందుకు ఎస్సై తనపై చెయి చేసుకున్నారని వెల్లడించారు. ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బానోత్ నీలయ్య నాయక్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభ జయప్రదం చేయాలి

మంచిర్యాలక్రైం: సెప్టెంబర్ 3న పట్టణంలోని చార్వాక ట్రస్ట్ భవన్‌లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంకే రవి కోరారు.ఈ మేరకు సోమవారం కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 83వేల మంది కార్మికులు మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరిని గుర్తించడం లేదన్నారు.

బెటాలియన్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): మండలంలోని గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో సోమవారం ఎంఆర్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ జీ.వీ.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎండీ.తాజుద్దీన్, డీఎస్పీ అహ్మద్, ఆర్ఐలు ఎం.సతీశ్‌కుమార్, పి.శ్రీనివాస్, లెనిన్‌బాబు, శ్రీధర్, సిబ్బంది, హాజీపూ ర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వేంపల్లిలో నిర్వహించిన కార్యక్రమ ంలో సర్పంచ్ డేగ బాపు, పీహెచ్‌సీ వైద్యురాలు అర్చన పాల్గొని విద్యార్థులకు టీకాలు వేశారు.



బెటాలియన్‌లో టీకాలు వేయిస్తున్న కమాండెంట్

ఎంఆర్ టీకాలు తప్పనిసరి

మంచిర్యాలటౌన్: ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్‌ను మానిటరింగ్ బృందం సోమవారం పరిశీలించింది. టీకాలు ఇచ్చిన అనంతరం పిల్లలను పోస్ట్ వ్యాక్సినేషన్ గదిలో మనోల్లాస కార్యక్రమంలో ఉంచాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యూకేటర్ అల్లాడి శ్రీనివాస్, సూపర్‌వైజర్ కృపావరం, ఎల్.టి. రమేశ్ తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

దండేపల్లి: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అఖిల, సౌజన్య, రవళీ ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నర్సయ్య, పీడీ రమేశ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులను అభినందించారు. అండర్–14 విభాగంలో విద్యార్థులు తలపడతారని వెల్లడించారు.



ఎంపికైన విద్యార్థులతో పీడీ

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

- కేజీబీవీ ఉపాధ్యాయుల ధర్నా

మంచిర్యాలసిటీ: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని కేజీబీవీ ఉపాధ్యాయులు సోమవారం ధర్నా చేపట్టారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి మాట్లాడుతూ కేజీబీవీల్లో తరగతులు బోధిస్తున్న సిబ్బందికి సరైన వేతనం చెల్లించడం లేదన్నారు. విద్యార్థతలను ఖచ్చితంగా పాటిస్తున్న ప్రభుత్వం వేతనాలు కూడా అదే పద్ధతిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోతే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



ధర్నా చేపడుతున్న కేజీబీవీ ఉపాధ్యాయులు

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలక్రైం: పట్టణంలో భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లాల్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మార్క్స్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో జరుగుతన్న భూ కబ్జాల వ్యవహారంలో ఆధారాలతో సహా రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తుందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో చెరువు శిఖం, భూధాన్ భూములు, సీలింగ్, ఇనాం, జంగుసిపాయి, ఆబాధి తదితర భూములు అధికార పార్టీ నాయకులే కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

మంచిర్యాలసిటీ: జిల్లా కేంద్రంగా యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దివాకర్‌రావుకు ఏబీవీపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు పరిశోధనలు చేయడానికి కుమురం, మంచిర్యాల జిల్లాలో అనేక వనరులు ఉన్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని డిగ్రీ కళాశాలలను న్యాక్ గుర్తింపు లేని శాతవాహన యూనివర్శిటీ పరిధిలోకి అనుసంధానం చేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విని రెడ్డితో పాటు ప్రశాంత్‌బాబు, సాయికృష్ణ, వంశీ తదితరులు ఉన్నారు.

నిండుకుండలా 'ఎల్లంపల్లి'

- 14.35 టీఎంసీల నీటి నిల్వ
- ఇన్‌ఫ్లో 3757 క్యూసెక్కులు
- ఔట్‌ఫ్లో 660 క్యూసెక్కులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. సోమవారం రాత్రి వరకూ ప్రాజెక్టులో 145.77 మీటర్ల 14.35 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కాగా ఇన్‌ఫ్లో 3757 క్యూసెక్కులు ఉండగా, 660 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ఇందులో ఎన్టీపీసీకి 242 క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్(సుజల స్రవంతి పథకం)కి 220 క్యూసెక్కులు, సింగరేణికి 90 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



ప్రాజెక్టులోకి వచ్చి చేరిన వరద నీరు

దివ్యాంగులకు వీల్‌చైర్స్ అందజేత

దండేపల్లి: డయాసిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజయ్య మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించి చేరదీయాలని కోరారు. స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రోబిన్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలతో పాటు 'నిరామయ ఆరోగ్య బీమా' పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక పీఎస్ హెచ్‌ఎం మల్లేశం, భవిత కేంద్రం ఐఈఆర్పీ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



వీల్‌చైర్ అందిస్తున్న ఎంఈవో రాజయ్య

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నొల్లీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



REAL NUMBERS

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer


11) e 12) b 13) b 14) c 15) c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి




దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్లైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ఫ్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ఫ్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ప్రజావాణి.. సమస్యల బాణి

- పలు సమస్యలపై బాధితుల వినతి
- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ కర్ణన్



బీసీ సంక్షేమ సంఘం భవనానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

మంచిర్యాలటౌన్: కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. పలు సమస్యలపై కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, అధికారులకు అర్జీలు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వచ్చిన కొన్ని అర్జీలను పరిశీలిస్తే...

- బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాలకు చెందిన ఎం.సుజాత 2015–17 సంవత్సరంలో ఎంపీహెచ్‌ఏ కోర్సు పూర్తి చేశానని, తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణకు అనుమతివ్వాలని ఆర్జీ పెట్టుకున్నారు.
- నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్టీ మన్నెవార్ కులస్థులు తాము 12 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు.
- లక్సెట్టిపేట్ మండలం రంగంపేట గ్రామానికి చెందిన తోకల పోషం తన తండ్రి భూమిని విరాసత్ చేయాలని ఏడు సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని వాపోయాడు. తనకు పట్టా ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నాడు.
- జైపూర్ మండలం షెట్‌పల్లి గ్రామానికి చెందిన కోళ్ల రాజం, గురిగె మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛన్ రావడం లేదని, అందించాలని కోరారు.
- లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట్‌కు చెందిన అల్లం రజిత తనకు పుట్టుకతోనే చర్మ వైకల్యం ఉందని, దీంతో ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, తనకు వికలాంగుల ఇప్పించేలా చూడాలని కలెక్టర్‌కు ఆర్జీ పెట్టుకున్నారు.
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్, ఇతర నాయకులు తమకు బీసీ సంక్షేమ భవనం, కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం మంచిర్యాలలో స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.
- బెల్లంపల్లి మండలం ఆకెనపల్లికి చెందిన యాదన వేని పర్వతాలు తనను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరులు, సర్పంచ్ ఎనగంటి వెంకట్రామారావు, వొట్టపల్లి సుభాష్‌రావు, ధరణి సత్యనారాయణ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తన ఎనిమిది ఎకరాల భూమిని సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని, న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో ప్రియాంక, ఆర్డీవో శ్యామలాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతున్న ధర్మారావుపేట గ్రామస్తులు

కాసిపేట మండలం ధర్మారావుపేట జెడ్పీఎస్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డి.రాజయ్యపై సస్పెన్షన్ ఎత్తివేయాలని గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం సక్రమంగా విధులు నిర్వహిస్తూ పాఠశాలను మెరుగుపర్చడం కొంతమంది టీచర్లకు గిట్టలేదన్నారు. దీంతో ఆయనపై కుట్రపన్ని డీఈవోకు ఫిర్యాదు చేశారన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి రాజయ్యను యథాస్థానంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



కలెక్టరేట్ ఎదుట జాక్టో ఆధ్వర్యంలో ఆందోళన

మంచిర్యాలటౌన్: జిల్లాలోని 21 ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) పిలుపు మేరకు సోమవారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందులో ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీసగౌణి శంకర్‌గౌడ్, పోకల వెంకటేశ్వర్లు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు జి.హన్మాండ్లు, టీఎస్‌టీడబ్ల్యూటీసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నైతం లక్ష్మణ్, మాదరబోయిన పున్నంచంద్, సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగం సంఘం అధ్యక్షులు గాదె మహిపాల్, కార్యదర్శి సంతోషం, గోపాల్ రెడ్డి, ఎస్టీయూటీఎస్ అసోసియేట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి నాగేంద్రగౌడ్ పాల్గొన్నారు.

సమాన వేతనం ఇవ్వాలని వినతి



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు

మంచిర్యాలటౌన్: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లు, ఇతర ఉద్యోగులు, సిబ్బందికి ఆర్పీఎస్ 2015కు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, ఆర్పీఎస్ 2015 వేతనాలను అనుసరించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు వి.శాంతకుమారి, ప్రధాన కార్యదర్శి జి.రామన్న, ఉపాధ్యక్షులు ఈ.రవికుమార్, కోశాధికారి జి.రాజవేణు, నాయకులు దామోదర్‌రావు, శ్రీనివాస్, చంద్రమౌళి పాల్గొన్నారు. వీరికి పీవోడబ్ల్యూవో బాధ్యురాలు మంగ, సీపీఎస్ఈఏటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వడాల సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు జి.ప్రకాశ్, టీడీపీ జిల్లా కోశాధికారి గోపతి మల్లేశ్ మద్దతు పలికారు.

181 మహిళా హెల్ప్‌లైన్ పోస్టర్లు విడుదల

మంచిర్యాలటౌన్: మహిళలకు రక్షణ కల్పించేందుకు ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్‌లైన్ 181 పోస్టర్లను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సలహాలు, సాంత్వన, రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో ప్రియాంక, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, శిశు, మహిళా సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ అత్తి సరోజ, ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి పాల్గొన్నారు.

భూ అక్రమాలపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు అఖిలపక్షం నేతల వినతి

మంచిర్యాలటౌన్: మంచిర్యాలలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల నాయకులు సోమవారం కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి మాట్లాడుతూ మంచిర్యాలలోని 324 సర్వే నంబరులోని 57.04 ఎకరాల భూమి ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రి నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట రికార్డుల్లోకి ఎందుకు ఎక్కిందని ప్రశ్నించారు. 'సాక్షి' పత్రిక బయటపెట్టే వరకు రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తోందన్నారు. ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నారు. 324 సర్వే నంబరులో ఆక్రమణలు జరిగాయని ఏడాదిన్నర క్రితం సీఎం పేషీకి ఫిర్యాదు వెళ్తే, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు విచారణ చేసినప్పుడు నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట పట్టా ఉన్న విషయాన్ని గుర్తించలేదా అని ప్రశ్నించారు. విచారణ చేపట్టాలని, భూ ఆక్రమణకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త రమేశ్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి, అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాల్ని నిలిపివేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వంద గజాలు ఉన్న ఆ స్థలంలో ప్రస్తుతం 464 గజాల స్థలం ఎక్కడినుంచి వచ్చిందో తెలపాలని, భవన నిర్మాణానికి అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పోచమ్మ చెరువును కబ్జా చేసిన కొందరు చెరువులోకి నీరు వెళ్లకుండా అడ్డుగా కట్టిన డ్రెయినేజీని తొలగించాలన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దివాకర్‌రావు, చైర్‌పర్సన్ వసుంధర, వైస్ చైర్మన్ నల్ల శంకర్ ప్రభుత్వ భూములను పంచుకుంటున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు కుట్రపూరితంగా ఇదంతా చేయించారని ఎమ్మెల్యే ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. 2012లో తాను ఎమ్మెల్యేగా, ప్రేంసాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉన్నామని, భవిష్యత్తులో దివాకర్‌రావు ఎమ్మెల్యే అవుతాడన్న ఆలోచన ఎవరికీ లేదన్నారు. అలాంటప్పుడు దివాకర్‌రావును ఇరికించేందుకు ఎవరు కుట్ర పన్నుతారని ప్రశ్నించారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వైస్‌చైర్మన్ నల్ల శంకర్‌తో దోస్తానా చేసి ఎమ్మెల్యే కూడా భూకబ్జాల కోసం యత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి శంకర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే సంజీవ్‌రావు, టీపీసీసీ కార్యదర్శి సూరిబాబు, నాయకులు సీహెచ్ శంకర్, సీహెచ్ సత్యనారాయణ, శ్రీపతి శ్రీనివాస్, కొమురయ్య, సుంకరి రమేశ్, నరేందర్, నరేడ్ల శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్, గుమ్ముల నాగరాజు, ఆల్ ఇండియా రాహుల్ గాంధీ బ్రిగేడ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.ముజాహిద్ పాల్గొన్నారు.

'శ్వేతపత్రం విడుదల చేయాలి'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రాజకీయాల్లోకి రాక ముందు, వచ్చాక ఉన్న ఆస్తుల వివరాలు, ఆదాయాలపై ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమ్‌సాగర్‌రావులు శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హాజీపూర్ మండలం ముల్కల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, కార్యదర్శి మోటపలుకుల తిరుపతి మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు నీతీ, నిజాయితీ రుజువు చేసుకోవాలని, తమ ఆస్తుల వివరాలు శ్వేతపత్రం ద్వారా ప్రజలకు తెలుపాలన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు దర్వాజ రవీందర్, గడ్డం కృష్ణమూర్తి, గుర్రపు శ్రావణ్, చంద్రయ్య, సునీల్, నరేశ్, తిరుపతి పాల్గొన్నారు.



బురద రోడ్లతో ఇబ్బందులు



మామిళ్లవాడలో రోడ్డు దుస్థితి

చెన్నూర్‌రూరల్: మండలంలోని గంగారం గ్రామంలోని మామిళ్ల వాడలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్లు కావడంతో వర్షాలకు మొత్తం బురదమయంగా మారి ప్రజలు నడిచేందుకు తిప్పలు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

పేదింట.. పతకాల పంట

- క్రీడల్లో రాణిస్తున్న నియోజకవర్గ వాసులు
- అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం
- మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్ష
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

చెన్నూర్: పట్టణానికి చెందిన మద్దూరి కావ్య మండల స్థాయి క్రీడా పోటీల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎదిగింది. చిన్న వయస్సులోనే రికార్డులను సృష్టిస్తూ క్రీడాభిమానుల మనుస్సులను గెలుచుకుంది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 1 నుంచి 10 వరకు చదివింది. పీడీ జయశ్రీ నేతృత్వంలో శిక్షణ తీసుకున్న కావ్య లాంగ్ రన్ పరుగు పందెంలో తనదైన ముద్ర వేసుకుంది. జిల్లా, రాష్ట్ర ఇలా ఏ స్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్న అందులో పతకాల పంట పండిస్తుంది. కావ్య కోటపల్లి మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది.

క్రీడాకుసుమం విద్యాసాగర్..

చెన్నూర్ మండలంలోని బావురావుపేట గ్రామానికి చెందిన ముక్కెర విద్యాసాగర్ పట్టణానికి చెందిన వ్యాయమ ఉపాధ్యాయులు బి. సారయ్య, కారెంగుల రామయ్యల వద్ద పరుగు పందెంలో ప్రత్యేక శిక్షణ పొందాడు. విద్యాసాగర్ మండల, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలను సాధించాడు. 2008లో రాష్ట్ర స్థాయి క్రీడా ప్రస్థానాన్ని ప్రారంభించిన విద్యాసాగర్ నేటి వరకు ఎన్నో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. యూనివర్సిటీ స్థాయిలో పంజాబ్, హర్యానా, జోధ్‌పూర్, పూణే, ఢిల్లీ, ముంబయిల్లో జాతీయ స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో పాల్గొని బంగారు, రజత పతకాలు సాధించి జిల్లాకే వన్నె తెచ్చాడు.



పతకంతో కావ్య



సాధన చేస్తున్న విద్యాసాగర్

కోటపల్లి: వారంతా మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థులు, అసలే ప్రభుత్వ పాఠశాల అంతంతే సౌకర్యాలు దీనికి పాఠశాల పీడీ రాంమోహన్, మల్లేశ్ శిక్షణ తోడు కావడంతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలను గెలుచుకుని జిల్లాకు మంచి పేరును తెస్తున్నారు. మారుమూల గ్రామం అయినప్పటికి కోటపల్లి మండలంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు విజయవంతంగా నిర్వహించిన ఘనత పీడీ రాంమోహన్‌ది. ఇలా మండలంలో ఎంతో మంది నిరుపేద విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు తనదైన ముద్రను వేసేలా చేస్తున్న ఈ ఉపాధ్యాయులు మండలానికే క్రీడా గురువులుగా బాసిల్లుతున్నారు. మండలంలోని రాజేందర్ సింగ్, అజ్మీర రాజేష్, నాయిని ప్రభాకర్, అజ్మీర సంతోష్, బండి బానేష్, ఎం ధనుంజయ్, ఎం ప్రవీణ్‌లను ఇలా ఎంతో మంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పరిచయం చేసిన ఘనత క్రీడా గురువు రాంమోహన్‌రావుది. పరుగుపందెంలో రాజశేఖర్, జూడోలో మద్దూరి ప్రవళిక, రాకెట్‌షాట్‌లో రాజేందర్, వాలీబాల్‌లో ప్రభాకర్ రాణిస్తున్నారు.

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జైపూర్: జైపూర్ మండలం ఇందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించి కబడ్డీ పోటీల్లో ప్రతిభకనబర్చి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26వ తేదీన శ్రీరాంపూర్‌లో గల విశ్వ శాంతి హైస్కూల్లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–17బాలురు, బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించగా బాలుర విభాగంలో ఇందారం హైస్కూల్‌కు చెందిన షారుఖ్, నవీన్ విద్యార్థులు, బాలికల విభాగంలో సాయిదీపిక, హారిక విద్యార్థినులు ప్రతిభకనబర్చి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ సుదర్శన్ తెలిపారు.

త్వరలోనే రోడ్డు బాగు చేస్తాం



రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో

కోటపల్లి: మండలంలోని మల్లంపేట బోప్పారంకు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా ఉన్న గుంత నిర్మాణం, వరద తాకిడికి పూర్తిగా తెగిపోయిన వంతెనను సోమవారం ఎంపీడీవో అలీం, పంచాయతీరాజ్ ఏఈ పరం జ్యోతి పరిశీలించారు. ఇటీవల మండలంలో కురుస్తున్న వర్షాలకు బొప్పారం గ్రామం వద్ద పూర్తిగా రోడ్డు చెడిపోయి కుంగిపోయి ప్రమాదకరంగా గుంత ఏర్పడిందని అన్నారు. రెండు మూడు రోజుల్లో వానలు తగ్గుముఖం పట్టగానే వెంటనే రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించి రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మల్లంపేట, బొప్పారం దారిలోనే వంతెన నిర్మాణానికి రూ.69 లక్షలు మంజూరు కాగా టెండర్ల దశలోనే ఉందని, టెండర్లు పూర్తి కాగానే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. గ్రామస్తులు రాత్రి సమయాల్లో దారిగుండా ప్రయాణించే వారు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వినాయకా.. దయచూపవా



భీమారం: పూజలు చేస్తున్న చిన్నారులు



రామకృష్ణాపూర్: కుంకుమ పూజలో మహిళలు



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలో పూజలు



జైపూర్: ఇందారంలో అన్నదానం చేస్తున్న భక్తులు



చెన్నూర్‌రూరల్: లంబడిపల్లిలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



వెండితెర



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00

అర్ధరాత్రి అక్రమ నిర్మాణం

చెన్నూర్: ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కొందరు ఇష్టారాజ్యంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. మండల కేంద్రంలోని చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారంటూ ఓ పార్టీ నాయకులు అడ్డుకోగా..మరో పార్టీ నాయకులు నిర్మాణదారులకు బాసటగా నిలిచారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు అధికారులు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని అస్నాద రోడ్డులో గల కుమ్మరికుంట చెరువు శిఖంలో తమకు 10 గుంటల పట్టా భూమి ఉందంటూ వెన్నపురెడ్డి వెంకటలక్ష్మి, బాల్నె రమాదేవి ఆదివారం రాత్రి ఇంటి నిర్మాణాలు చేపట్టారు.అయితే ప్రభుత్వ నిషేధిత భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక జెడ్పీటీసీ మూల రాజిరెడ్డి, బీజేపీ నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, రేవెల్లి మహేశ్‌తో పాటు స్థానికులు నిర్మాణ పనులను అడ్డుకునేందుకు యత్నించారు. టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లెల దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి బాపురెడ్డి నిర్మాణదారులకు మద్దతు పలకగా.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి హైడ్రామా జరిగింది. అధికారుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది.



ఇరువర్గాల మధ్య వాగ్వాదం

చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

మందమర్రి: మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్‌గా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రావల్సిన డబ్బును కార్మికులకు ఇవ్వకుండా కాజేసిన కార్యాలయ సెక్షన్ అధికారి శ్రీనివాస్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. శనిగరపు రాములు, కాసర్ల పెద్దులు, రామగిరి ఎల్లయ్య, అయిల్ల బీమయ్య, నూకల నర్సయ్య, ముల్కల్ల నర్సయ్య, కన్నం వెంకటి, కనుకుంట్ల ఎలయ్య, అనసూర్య ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నూర్: పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ సాధనబోయిన కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో రోడ్డు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు విన్నవించారని పేర్కొన్నారు. కాలనీ వాసుల కష్టాలను గుర్తించి రూ 5 లక్షల గ్రామ పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాదండి ఉమ, నవాజ్, వార్డు సభ్యులు ధర్ని సంతోష్. మల్లయ్య, టీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఆయుబ్, సురేశ్‌రెడ్డి, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

సమస్యల పరిష్కారం కోసం పోరాటం

భీమారం: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పో రాటం చేయనున్నట్లు వికలాంగుల పోరాట సమితి జాతీయ వ ర్కింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం భీమారం మండల కేంద్రంలో దివ్యాంగుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపీ, ఎమ్మెల్యేల వేతనాలు పెంచుకునేందుకు చూపిన ఉత్సాహం దివ్యాంగుల పింఛన్ పెంచడంలో కనబరచటం లేదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెండె మల్లేశ్, ఆవిడపు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

భీమారం: ఇళ్లలో పెంచుకొనే పూల మొక్కలను సోమవారం భీమారంలో మహిళలకు అట వీశాఖ సెక్షన్ అధికారి సంతోష్ పంపిణీ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ హరిత హారంలో నీడనిచ్చే మొక్కలతో పాటు ఈసారి గ్రామ ప్రజల అవసరాలు తీర్చే పూలు, పండ్ల మొక్కలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రాపల్లి రాజన్న,యువకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తీర్చాలని ధర్నా

మందమర్రి: మున్సిపాలిటీ వార్డుల్లో నెలకొన్న మంచినీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 వార్డులకు గాను 12 వార్డుల్లో తాగునీటి ఎద్దడితో పాటు పారిశుధ్యం కొరవడిందని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ ఏఈ అచ్యుత్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేశ్, నాయకులు డీవీ దీక్షితులు, మేకల రమేశ్, రొడ్డ మోహన్, రాంటెంకి దుర్గరాజ్, మార్త కుమారస్వామి, కొత్త శ్రీనివాస్ అల్లంల నగేశ్, నరేశ్ ఉన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెంచాలి

మందమర్రిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచాలని మండల విద్యాధికారి జాడి పోచయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పొన్నారం ప్రభుత్వ పాఠశాలోని త్రీ ఆర్స్ విధానంపై అధ్యాపకులు బోధించిన విషయాలను, విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులకు సంబంధించి పలు అంశాలపై విద్యార్థులు నేర్చుకున్నది ప్రత్యక్షంగా చూసి ప్రశంసించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి, రాజేశ్ ఉన్నారు.



సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈవో

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని వినతి

కోటపల్లి: మండలంలోని కొల్లూరు గ్రామపంచాయతీలో ఉపాధిహమీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జంగం సమ్మయ్యను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ డీఆర్డీవో పీడీ వెంకటికి సోమవారం గ్రామ సర్పంచ్ ఆలం బాపు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటపల్లి మండలంలో నిర్వహించిన ఉపాధిహమీ ప్రజావేదికలో కొల్లూరు ఫీల్ట్ అసిస్టెంట్ సమ్మయ్య ఉపాధిహమీ గ్రామసభలో అవినీతి అక్రమాలు నిరూపణ అయినా కూడా తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారని, గతంలో కూడా అతనిపై అవినీతి ఆరోపణలు నిరూపితమైన కూడా తాత్కాలిక విధుల నుంచి తొలగించి మళ్లీ తిరిగి అతనినే విధుల్లోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ ఇలాంటి అవకాశం ఇవ్వకుండా శాశ్వతంగా తొలగించి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం కృష్ణదాసు, గ్రామస్తులు తిరుమల్, రమేశ్, రాజమల్లు, గోపాల్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

నైపుణ్యంతోనే లక్ష్యసాధన

మందమర్రి: శిక్షణ తీసుకుంటున్న జూనియర్ ఇంజనీర్లు నైపుణ్యం పెంచుకుంటేనే నిర్దేశించుకున్న లక్ష్యాలను సా. దిస్తారని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు సూ చించారు. సోమవారం స్థానిక గనుల శిక్షణ కేంద్రంలో జే ఎంఈటీ ఇండక్షన్ ట్రెనింగ్‌ను బెల్లంపల్లి సేఫ్టీ జీఎం బల్లారి శ్రీనివాస్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చే సి ప్రారంభించారు. ఎస్ఓటు జీఎం వెంకటేశ్వర్లు, ఏరియా రక్షణాధికారి బుచ్చయ్య, ఎంవీటీసీ మేనేజర్ వెంకట్వేర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కాచన్‌పల్లి, సుద్దాల, ఎలక్కపేట తదితర గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థుల కు ఎంఆర్ టీకాలను వేశారు. హెచ్ఎంలు జోడు మధు, బిల్లా తరుపతయ్య, ఓం ప్రకాశ్. ఏఎన్ఎంలు నర్సమ్మ, హరిత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

మందమర్రి: సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని రీజియన్ కార్యదర్శి జీవన్‌జోయల్, ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ అన్నారు. ఏరియా కార్యదర్శి శ్రీని వాస్‌రెడ్డి, అల్తాప్, ఎన్నికల కార్యదర్శులు సెగ్గం శ్రీనివాస్, మాడుగుల సంపత్, మొయినోద్దిన్ ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

జైపూర్: సింగరేణి కార్మికుల 10వ ఒప్పందకు సంబం ధించి జేబీసీసీఐ సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్యం సింగరేణి సంస్థలో ఏడు దినాల పనిని ప్రవేశ పెట్టడానికి కుట్రలు చేస్తుందని ఏడు దినాల పనిని వ్యతిరేకిస్తున్నట్లు హెచ్ఎంఎస్ ఐకే1గ్రూపు కార్యదర్శి తెప్పారపు సా రయ్య తెలిపారు. ఐకే1ఏ గనిపై సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరిచి నిరసన వ్యక్తం చేశారు. కొముురయ్య, భూమ య్య, నర్సయ్య, అశోక్, విజయ్‌బాబు, సతీ శ్, మల్లేశ్, జగ్గయ్య, నారాయణ, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు ఇంటర్వ్యూలు

భీమారం: భీమారం మండలంలో ఎస్సీ కార్పొరేష న్ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 30న గ్రామాల్లో గ్రామసభల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. భీమారం ఎస్‌బీఐ పరిధిలోని గ్రామాలైన కొత్తపల్లి, పోల ంపల్లి, మద్దికల్, భీమారం, ఆరెపల్లిల్లో జరుగు గ్రామసభలకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజ రు కావాలని కోరారు.

హలో సాక్షి..
బెల్లంపల్లి (ఆర్‌సీ) : 9701909596
తాండూర్ : 9440938410
కాసిపేట : 9491466824
నెన్నెల : 9908762003
వేమనపల్లి : 9951984959
బెల్లంపల్లి రూరల్ : 8106018543
భీమిని : 9989745832



455 మంది 'ఆసరా' రద్దు

- అనర్హుల పేరిట ఏరివేత
- పింఛన్ల తొలగింపుపై అనుమానాలు

బెల్లంపల్లి: మండలంలో ఏకంగా ఒకే సారి 455 మంది ఆసరా పింఛన్లు రద్దయ్యాయి. అనర్హుల పేరిటో ఒకే నెలలో వందల సంఖ్యలో పింఛన్లు రద్దు చేసి సంచలనానికి తెరలేపారు. పక్షం రోజుల క్రితం ఎంపీడీవో బదిలీపై వెళ్లగా ఇదే నెలలో పింఛన్లు రద్దు కావడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆసరా పింఛన్ పథకం కింద బెల్లంపల్లి మండలంలో దాదాపు 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో వృద్ధాప్య పింఛన్ కింద రూ.వెయ్యి, వికలాంగ, వితంతు పింఛన్ కింద రూ.1500 చొప్పున నెలనెలా అందజేస్తున్నారు. ఇటీవల కాలంలో పింఛన్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. ఆగస్టు నెల పింఛన్ డబ్బులు జమ కాకపోవడంతో అనుమానం వచ్చిన లబ్ధిదారులు విషయం ఆరా తీశారు. పెద్ద సంఖ్యలో పింఛన్లు రద్దు చేసినట్లు విషయం బయటకు పొక్కింది.

పంచాయతీల వారీగా...

మండలంలో మొత్తం పది గ్రామపంచాయతీలు ఉండగా 455 మందిని అనర్హులుగా చేర్చుతూ పింఛన్లు రద్దు చేశారు. ఆకెనపల్లి గ్రామపంచాయితీలో 118 మంది, పాత బెల్లంపల్లిలో 50 మంది, బట్వాన్‌పల్లిలో 30 మంది, పెర్కపల్లిలో 51 మంది, బుధాకుర్దులో 26 మంది, చాకెపల్లిలో 43 మంది, గురిజాలలో 34 మంది, కన్నాలలో 29 మంది, చంద్రవెల్లిలో 44 మంది, బుధాకలాన్‌లో 10 మంది చొప్పున ఫించన్‌దారుల పేర్లు తొలగించినట్లు తెలుస్తోంది. తొలగించిన జాబితాలో నుంచి కొందరిని ఏరి వారి పేర్లు ఫించన్ జాబితాలో జత చేసినట్లు తెలుస్తోంది. అసలు ఎంతమంది పేర్లను తొలగించారు, తాజాగా మరెంత మంది పేర్లను చేర్చారన్న వివరాలు స్పష్టం కావడం లేదు. మండలవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారని ఇన్‌చార్జి ఎంపీడీవోను 'సాక్షి' కోరగా పొంతనలేని సమాధానం చెప్పి సెల్ స్విచ్ఛాప్ చేయడం గమనార్హం.

ఓ నాయకుడి కనుసన్నలో..!

పెద్ద మొత్తంలో పింఛన్లు తొలగించడం వెనక ఓ నాయకుడి హస్తం ఉన్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సదరు నాయకుడు రహస్యంగా సర్వే చేసి ఓ వర్గం వారిని గుర్తించి జాబితాలో నుంచి తొలగించినట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ కోణంలోనే లబ్ధిదారుల పేర్లు తీసివేసినట్లు బెల్లంపల్లి జెడ్పీటీసీ సభ్యుడు కారుకూరి రాంచందర్, సీపీఐ మండల కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ తదితరులు ఆరోపణలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పక్షం రోజుల క్రితం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ఈ చర్యకు పాల్పడ్డారని అంతకు మించి తమకేం తెలియదని ప్రస్తుత ఇన్‌చార్జి ఎంపీడీవో వివేక్‌రాం చెబుతున్నారు. ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

పింఛన్లు పునరుద్ధరించాలని ధర్నా



బెల్లంపల్లి: తొలగించిన ఆసరా పింఛన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారులు సోమవారం ధర్నా చేపట్టారు. వీరికి కాంగ్రెస్, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ పింఛన్లు పునరుద్ధరించడంతో పాటు తొలగించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ కొందరి ప్రోద్బలంతోనే పేర్లు తీసివేశారని ఆరోపించారు. జిల్లాలో ఎక్కడా లేకున్నా బెల్లంపల్లిలో మాత్రమే పింఛన్లు తొలగించడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో వివేక్‌రాంకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సీపీఐ మండల కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ, సర్పంచ్ డి.తిరుపతి, కాంగ్రెస్ నాయకులు బి.కొమురయ్య, ఎంబడి సురేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ముత్తె మురళీ, స్వామి, పోశం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్





బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి హన్మాన్‌బస్తీ ఇందిరమ్మ కాలనీకి వెళ్లే మార్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. రోడ్డును ఆనుకుని కంచె లేకుండా ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టురా కంచె ఏర్పాటు చేసి ప్రమాదం జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

- పసుపులేటి వెంకటేష్, బస్తీవాసి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

నేడు ఉపముఖ్యమంత్రి కడియం రాక

కాసిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభించేందుకు నేడు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి రానున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 23న ప్రారంభానికి ఏర్పాట్లు చేయగా వాయిదా పడింది. దీంతో తిరిగి కార్యక్రమాన్ని నేడు ఖరారు చేశారు. కళాశాల ఆవరణలో వర్షంతో బురదమయంగా మారడంతో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

తాండూర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఆంధ్రాబ్యాంక్ పరిధిలోకి వచ్చే చౌటపల్లి, కిష్టంపేట, కొత్తపల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఇంటర్వ్యూ చేశారు. లబ్ధిదారుల ఎంపిక జాబితా త్వరలోనే ప్రకటిస్తామని ఎంపీడీవో లక్ష్మినారాయణ, తహసీల్దార్ రామచంద్రయ్య తెలిపారు.

కేసీఆర్ కిట్ అందజేత



కిట్ అందజేస్తున్న వైద్యాధికారి

వేమనపల్లి: మండలంలోని జక్కెపల్లికి చెందిన ఎలాది మౌనిక రెండు రోజుల క్రితం స్థానిక పీహెచ్‌సీలో ప్రసవం చేయించుకుంది. అమ్మ ఒడి పథకంలో భాగంగా మౌనికకు వైద్యాధికారి రఘ్‌పాల్ కేసీఆర్ కిట్ అందజేశారు. ఆన్‌లైన్‌లో నగదు ట్రాన్స్‌ఫర్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్‌లు బాపు, లింగన్న, షణ్ముఖచారి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సామూహిక సెలవు మంజూరుకు వినతి



ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

భీమిని: సెప్టెంబర్ 1న సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సీపీఎస్ ఉపాధ్యాయులు ఎంఈవో మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ 1న సామూహికంగా సెలవుపెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎస్ ఉపాధ్యాయులు రమేశ్, శ్రీనివాస్, రవి, పర్వీన్, చంద్రశేఖర్, సంధ్యారాణి, ప్రణీత తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న ఇద్దరికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సోమవారం అందజేశారు. మున్సిపాలిటీ పరిధి హన్మాన్‌బస్తికి చెందిన కోమల్‌రెడ్డికి, మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన దోనేటి చంద్రమౌళికి రూ.60,000 చొప్పున క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుభాష్‌రావు, టీఆర్‌ఎస్ నాయకుడు భీమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

బెల్లంపల్లి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని మాలమహానాడు నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కర్ణన్‌కు వినతపత్రం అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ కొందరు నిరుద్యోగుల నుంచి రుణాలు ఇప్పిస్తామని రూ.వేలల్లో లంచాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.

లోకల్ వాయిస్

సబ్సిడీ గొర్రెలు అందించాలి



కాసిపేట: ప్రభుత్వం సబ్సిడీపై అందించే గొర్రెలు స్థానికంగా కొనుగోలు చేసి అర్హులందరికీ అందించాలి. డీడీలు చెల్లించిన వారికి యూనిట్లు పూర్తిస్థాయిలో అందడం లేదు. గొర్రెల కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించి పథకం విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషిచేయాలి.

- బోయిని తిరుపతి

వారసత్వం కల్పించాలి



సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల కోసం యువకులు, కార్మికులు ఆశగా ఎదురు చూస్తున్నారు. స్వయంగా సీఎం, యాజమాన్యం ప్రకటన చేయడంతో సంతోషపడ్డాం. కానీ నేడు సందిగ్ధంలో గడుపుతున్నాం. స్పష్టమైన నిర్ణయం తీసుకోని వారసత్వం వెంటనే అమలు చేయాలి.

- కొండబత్తుల తిరుపతి





నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం (కాగజ్‌నగర్)11.00,2.00, 6.00, 9.00

పట్టర పట్టు.. హైసరపట్టు



ఎంఆర్ టీకాలు వేసేందుకు వెళ్తూ లింగాల వద్ద బురదలో జీప్ కూరుకుపోవడంతో తోస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

వేమనపల్లి: చిత్రంలో చూశారా తాము తీసుకెళ్లిన జీప్ బురదలో దిగబడగా, వైద్య సిబ్బంది నెట్టుతున్నారు. పల్లెల్లోకి వెళ్లే వైద్య సిబ్బందికి ఇలాంటి కష్టాలు షరామామూలే. రోడ్ల సౌకర్యం లేని రూట్లలో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లింగాలలో ఎంఆర్ టీకాలు వేసేందుకు వెళ్తున్న పీహెచ్‌సీ సిబ్బంది జీప్ గ్రామసమీపంలోని పంట చేల వద్ద దిగబడిపోయింది. దీంతో చేసేదేమీ లేక వైద్యాధికారి రష్‌పాల్, హెచ్‌ఎస్‌వోలు సరోజ, అచ్యుత్‌రావ్, సిబ్బంది ఆర్ బాపు, లింగన్న, షణ్ముఖచారి, ఏఎన్‌ఎంలు జీప్‌ను బురదలో నుంచి బయటకు తీశారు.

ప్రజావాణిలో మూడు దరఖాస్తులు

కాసిపేట: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కవిత తెలిపారు. ఇందులో రెవెన్యూ, విరాసత్, 1బీలపై దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈవో దామోదర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

కడియం పర్యటనను విజయవంతం చేయాలి

కాసిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు రౌతు సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ వంశీధర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎంఆర్ టీకాలు అందజేత

భీమిని(నెన్నెల): నెన్నెల పీహెచ్‌సీ పరిధిలోని చిత్తాపూర్ ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం చిత్తాపూర్, మెట్‌పల్లి, నార్వాయిపేట, జెండావెంకటాపూర్, గుడిపేట, గుండ్ల సోమారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. 572 మంది విద్యార్థులకు టీకాలు అందజేశారు.

చిత్తాపూర్‌లో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు అశోక్ సందర్శించారు. కార్యక్రమంలో నెన్నెల పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఝాన్సీరాణి, సూపర్‌వైజర్లు వెంకటరమణ, మెర్సీతో పాటు ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ గంగ, మల్లేశ్వరి, చీర్ల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కుండపోత..

నియోజకవర్గవ్యాప్తంగా భారీ వర్షం

- పొంగిపొర్లిన వాగులు
- నీట మునిగిన పంట పొలాలు



వేమనపల్లి: నీల్వాయి వాగు తాత్కాలిక వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద



బెల్లంపల్లి: రాంనగర్ బ్రిడ్జి మీదుగా వరద ప్రవహిస్తుండడంతో నిలిచిపోయిన వాహనాలు

బెల్లంపల్లి: నియోజకవర్గ కేంద్రంలో బెల్లంపల్లిలో సోమవారం కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం ఒక్కసారిగా చిరు జల్లులుగా ప్రారంభమై దాదాపు గంటకు పైగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్ని పూర్తిగా జలమయమయ్యాయి. మురుగునీటి కాలువలు పొంగిపొర్లాయి. రాంనగర్ బ్రిడ్జి పై నుంచి తొలిసారి వరదనీరు పరవళ్లు తొక్కాయి. బెల్లంపల్లి బస్తీ నుంచి రాంనగర్ బ్రిడ్జి వరకు వెళ్లే సల్లేజ్ డ్రెయినేజీ నిండుగా ప్రవహించింది. అశోక్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సగం వరకు నీళ్లు వచ్చాయి. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లలో వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

వేమనపల్లిలో భారీ వర్షం..

వేమనపల్లి: మండలంలో కురిసిన భారీ వర్షంతో పొలాలు, పత్తి చేలు చెరువులను తలపిస్తున్నాయి. మండలకేంద్రంలో ప్రైమరీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో వర్షపు నీరు చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు నీల్వాయి ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. రాత్రి వరకు ప్రాజెక్ట్ నిండి మత్తడి నుండి అలుగు వెళ్లే అవకాశం ఉంది. నీల్వాయి వాగు తాత్కాలిక వంతెన పై నుంచి వరద నీరు ప్రవహించింది. మండల కేంద్రానికి రాకపోకల ఇబ్బందులు మొదలయ్యాయి.

గ్రామాలు అతలాకుతలం..

భీమిని: నెన్నెల, భీమిని, కన్నెపల్లి మండలాల్లో ఆదివారం రాత్రి నుంచే భారీ వర్షం కురిసింది. కుండపోత వర్షంతో మారుమూల పల్లెల్లోని రోడ్లన్నీ జలమయయ్యాయి. వాగులు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పత్తి, వరి పొలాలు నీట మునిగాయి. ఈసారి ఇదే భారీ వర్షమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బెల్లంపల్లి: రైల్వే అండర్‌బ్రిడ్జి కింద ప్రవహిస్తున్న వరద



భీమిని: పత్తి చేనును ముంచెత్తిన వర్షపు నీరు



బెల్లంపల్లి: నిండుగా ప్రవహిస్తున్న సల్లేజ్ డ్రెయినేజీ

ఇంటర్వ్యూ

ఉత్సవాలపై ప్రత్యేక నిఘా

అంశం : శాంతిభద్రతలు

కొత్తపల్లి రవి, ఎస్సై, తాండూర్



తాండూర్: గణేష్ నవరాత్రులు, బక్రీద్ పండగల నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై కొత్తపల్లి రవి పేర్కొన్నారు. పండగల సందర్భంగా తీసుకుంటున్న భద్రతల చర్యలపై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: ఉత్సవాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు.?

ఎస్సై: గణేష్ నవరాత్రులు, బక్రీద్ పండగ నేపథ్యంలో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాం. పండగలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించాం. గణేష్ మండపాల నిర్వహకుల ఫోన్ నెంబర్ల ఆధారంగా జియో ట్యాగింగ్ అనుసంధానించాం. మండపాలు, మసీదుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.

సాక్షి: శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు.?

ఎస్సై: మండల కేంద్రంలోని ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్నాం. పశువులను అక్రమంగా తరలించకుండా తాండూర్ ఐబిలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశాం.

సాక్షి: గుడుంబా, బెల్టుషాపులను అరికట్టేందుకు చర్యలు.?

ఎస్సై: గుడుంబా స్థావరాలపై, బెల్టుషాపులపై నిరంతరం దాడులు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే చాలా కేసులు నమోదు చేశాం. గుడుంబా తయారీని మానివేసిన వారికి ప్రభుత్వం తరపున సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

సంక్షేమ ఫలాలు అందక పోవడంతోనే వెనకబాటు



బెల్లంపల్లి: సంక్షేమ ఫలాలు అందకపోవడం, చదువు లేకపోవడంతో అనాది నుంచి నేతకాని కులస్థులు వెనుకబాటుకు గురవుతున్నారని తెలంగాణ నేతకాని ఇన్కర్ మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య తెలిపారు. పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేతకాని కులానికి బదులు నేతాని అని కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంతో విద్యార్థులు ఉద్యోగావకాశాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వెంటనే ప్రభుత్వం నేతకానిగా సవరించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. సమావేశంలో నేతకాని సంఘం నాయకులు రాజం, నర్సయ్య, హరికృష్ణ, శ్రీనివాస్, రమేశ్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఖేల్ 8&9
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



ఇంటి ఎదుట తల్లితో వీరమ్మ



పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పతకాలతో..

క్రీడా రత్నాలు..

- జాతీయస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు
- అంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లే..
- ప్రోత్సాహమందిస్తే ముందుకు..
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

వాళ్లు అడుగుపెడితే మైదానం మురిసిపోతుంది. సాధన చేస్తే విజయాలు వెతుక్కుంటూ వస్తాయి. బరిలోకి దిగితే పతకాల పంట పండినట్లే.. పేదరికాన్ని సవాల్ చేస్తూ క్రీడల్లో ప్రతిభకనబరుస్తున్న అజేయులు ఉమ్మడిజిల్లా క్రీడాకారులు. కాస్త ప్రోత్సాహమందిస్తే మరిన్ని పతకాలు సాధిస్తామని ధీమాగా చెప్తున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పేదింటి ఆణిముత్యాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

పేదింటి ఆణిముత్యం

- రాష్ట్ర జూనియర్ కబడ్డీ జట్టులో వీరమ్మ
- పేదరికంలో మగ్గుతున్న ప్రతిభ
- పూట గడవని స్థితిలో కూలీకి

బజార్‌హత్నూర్(బోథ్): బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామం ఓ మారుమూల గ్రామం. ఆ గ్రామంలోని ఒక నిరుపేద ఆదివాసీ గిరిజన కుటుంబంలో గొడం కిషన్, లక్ష్మీ దంపతుల ఐదవ సంతానమే వీరమ్మ. కిషన్ పాలేరుగా పనిచేస్తుండగా తల్లి లక్ష్మీ ఐకేపీలో వీవోగా పని చేస్తోంది. 2016 జనవరి 7నుంచి 9వరకు జాతర్లలో జరిగిన రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్ రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల్లో వీరమ్మ ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ జట్టుకు క్యాప్టెన్‌గా అత్యుత్తమ క్రీడానైపుణ్యంతో అల్‌రౌండ్ ప్రతిభతో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపింది.

దీనస్థితి..

వీరమ్మ ప్రస్తుతం డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఆరో తరగతి వరకు వర్తమన్నూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో, ఏడో తరగతి నుంచి పదోతరగతి వరకు మండలంలోని మాడగూడా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతుంగా పీఈటీగా విధులు నిర్వహిస్తున్న కరుణ, వీరమ్మలోని నైపుణ్యాన్ని గుర్తించారు. మెలకువలు నేర్పించారు. జాతర్లలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ గోపాల్ వీరమ్మకు మెలకువలు నేర్పి జిల్లాలోనే కబడ్డీ క్రీడలో అత్యుత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్దారు. కానీ ఆమె ప్రాక్టీస్ చేయడానికి మండలంలో వసతులు లేవు. కనీసం ఇల్లుకూడా లేని వీరమ్మ అప్పు చేసి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తోంది. 2014లో ఉత్తమ క్రీడాకారిణి అవార్డుతో రూ.10వేల నగదు తప్ప ఇప్పటి వరకు ప్రభుత్వం ఆదుకోలేదని ఆమె తల్లితండ్రులు వాపోతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలో ప్రీమియర్ ప్రో కబడ్డీ టోర్నమెంటులో బెల్లంపల్లి బుల్స్ సీనియర్ జట్టు క్యాప్టెన్‌గా వ్యవహరించింది. మందమర్రి వెళ్లడానికి చార్జీలకు బజార్‌హత్నూర్ ఎస్సై ఆకుల శ్రీనాథ్ రూ.2వేలు నగదు అందించారు. 2016లో రాష్ట్ర గ్రామీణ క్రీడలు జరిగాయి. ఈ పోటీల ప్రారంభంలో ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే బాపురావు వీరమ్మచేత టార్చి పట్టించారు.

ఆల్‌రౌండర్..

వీరమ్మ ప్రతిభను గుర్తించిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సభ్యులు 2016 జనవరి 23, 24న గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో జరిగిన జాతీయ గ్రామీణ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు వీరమ్మను ఆల్‌రౌండర్‌గా ఎంపిక చేశారు. ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర జట్టు క్వార్టర్ ఫైనల్ చేరుకునేందుకు కృషి చేశారు.

జాతీయ జట్టుకు ఎంపికవడమే లక్ష్యం..

నా తల్లితండ్రులు వ్యవసాయ కూలీలు. నాకున్న ప్రతిభతో జాతీయ కబడ్డీ జట్టుకు, ప్రో కబడ్డీ జట్టుకు ఎంపిక కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. కానీ నా ఆర్థిక పరిస్థితులు నా లక్ష్యాన్ని వెనక్కి నెట్టుతాయేమోనని భయంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధుల మద్దతు ఉంటే నా ఆశయం నెరవేరుతుంది.

– గొడం వీరమ్మ, రాష్ట్ర జూనియర్ కబడ్డీ క్రీడాకారిణి

క్యారమ్స్‌లో నెంబర్‌వన్ స్వాతి




స్వాతి, జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణి

బెల్లంపల్లి: బెల్లంపల్లి హన్మాన్‌బస్తీకి చెందిన నాగిశెట్టి స్వాతి క్యారమ్స్‌లో అత్యంత ప్రతిభ కనబరుస్తోంది. ఏ స్థాయి పోటీల్లోనైనా విజయం సాధించి ప్రత్యేకతను చాటుతోంది. డిగ్రీ చదువుతున్న స్వాతికి చిన్నతనం నుంచే క్యారమ్స్ అంటే ఇష్టం. బెల్లంపల్లి బజారు ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రమంలో ఆమె క్యారమ్స్ ఆటపై దృష్టి సారించింది. ఆటపై స్వాతి చూపిస్తున్న శ్రద్ధను గమనించిన పీఈటీ రాజ్‌మహ్మద్, కోచ్ రాజన్న క్యారమ్స్‌లో మెలకువలు నేర్పారు. నిత్యం సాధన చేస్తూ ఉత్తమంగా ఆ ఆటలో రాణించడం మొదలుపెట్టింది. 2010లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో ఆమె తొలిసారిగా అరంగేట్రం చేసింది. ఆ పోటీల్లో స్వాతి ప్రతిభ కనబర్చి చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఆటలో ఆమె వెనుదిరిగి చూడలేదు. మూడుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. 2012లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనగా, 2013లో కోల్‌కత్తాలో జరిగిన పోటీలో పాల్గొని బహుమతులు గెలుచుకుంది. 2015లో రామనాథపురం (తమిళనాడు)లో జరిగిన జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీల్లో స్వాతి పాల్గొని ప్రతిభ కనబర్చింది. ఉత్తమ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అందించే నగదు పురస్కారాన్ని స్వాతి అందుకుంది. క్యారమ్స్ పోటీల్లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణిగా వెలుగొందడమే తన ఆశయమని స్వాతి సగౌరవంగా చెబుతోంది. ఆమె కోరిక నెరవేరాలని కోరుకుందాం.

సత్తా ఉన్నా.. ఆదరణ కరువు



పొలం దున్నుతున్న పదిరే సురేష్



కరాటే విన్యాసాలు చేస్తున్న సురేష్

వేమనపల్లి(బెల్లంపల్లి): వేమనపల్లి మండలం కొత్తపల్లికి చెందిన పదిరే సురేష్‌కు విశేష ప్రతిభ ఉన్నా.. పేదరికం అడ్డు వస్తోంది. సురేష్ కుంగ్‌ఫూ, కరాటే, పరుగుపందెంలో పతకాల పంట పండిస్తున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా క్రీడల్లో రాణిస్తూ ఔరా అనిపిస్తున్నాడు. ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

సురేష్ సాధించిన పతకాలు...

- 2013 అక్టోబర్‌లో ఢిల్లీలోని లోహియానగర్‌లో టిట్ కునే డో నేషనల్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీలో గోల్డ్‌మెడల్.
- 2012 నవంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించిన గుపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్.
- 2013 మార్చిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్లాక్‌బెల్ట్ స్పారింగ్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించాడు.
- జైహింద్ క్లబ్ ఆధ్వర్యంలో 2015లో చెన్నూర్‌లో నిర్వహించిన టైగర్‌ఫిస్ట్ కుంగ్‌ఫూ కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్.
- ఈయేడాది ఫిబ్రవరిలో కరీంనగర్‌లో నిర్వహించిన టామె కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్.
- 2010 విజయవాడలో నిర్వహించిన 8 కిలోమీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు.
- 2014లో ఆదిలాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం.
- తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2014లో నిర్వహించిన పరుగుపందెంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాడు.

జాతీయ స్థాయి నుంచి ఆటోవాలా..



ఆటోనడుపుతున్న జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్

కాసిపేట(బెల్లంపల్లి): ఆరుసార్లు జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొని చివరకు ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు కొండ శ్రీనివాస్. కాసిపేట మండలం సోమగూడెంకు చెందిన శ్రీనివాస్ వాలీబాల్‌లో ఆరుసార్లు జాతీయ స్థాయిలో ఆడాడు. 1995– 96లో సబ్ జూనియర్ నేషనల్స్, 96– 97లో జూనియర్ నేషనల్స్, 98– 99లో జూనియర్, స్కూల్ నేషనల్స్, 99– 2000 సీనియర్ నేషనల్స్, 2001 యూత్ నేషనల్స్‌లో శ్రీనివాస్ పాల్గొని పలు బహుమతులు అందుకున్నాడు. ముంబాయి ఓఎన్‌జీసీ, నాగపూర్ ఏజీ, నాగపూర్ పోలీస్ క్లబ్‌ల తరుపున శ్రీనివాస్ జాతీయస్థాయిలో రాణించాడు. హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటున్న క్రమంలో 1998లో గుండె సంబంధిత వ్యాధి రావడంతో ఆపరేషన్ చేసి పేస్‌మేకర్ అమర్చారు. ఖర్చు ప్రభుత్వమే భరించినప్పటికీ తిరిగి 2007లో సొంత ఖర్చులతో ఫేస్‌మేకర్ చేయించుకోవాల్సి వచ్చింది. ఫేస్‌మేకర్ ఉన్నా నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. పోలీస్ సెలక్షన్‌లో ఎంపికైనప్పటికీ మెడికల్ టెస్ట్‌లో తొలగించారు. అంతకు ముందు జాబ్ ఆఫర్లు ఇచ్చిన కంపనీలు ప్రస్తుతం ముందుకు రావట్లేదని శ్రీనివాస్ వాపోతున్నాడు. ప్రభుత్వం ఆదుకోక ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.

చికిత్స అనంతరం ఆడించారు



1997లో గుండె సంబంధిత వ్యాధితో చికిత్స చేయించుకున్నా. పేస్‌మేకర్ అమర్చడంతో ఆటకు పనికిరావు అంటూ శాప్ హాస్టల్ నుంచి తొలగించారు. అయినా ఆ తర్వాత నాలుగు నేషనల్స్ ఆడించారు. కానీ ప్రభుత్వం తరుపున ఎలాంటి సహాయం అందించలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

– కొండ శ్రీనివాస్, క్రీడకారుడు

క్రీడాకారుల పరిశ్రమ చెన్నూర్

- జాతీయ క్రీడాకారులను తయారు చేసిన రిటైర్డ్ పీఈటీ
- గురుకృప స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా నిత్యం క్రీడాకారులకు శిక్షణ



చెన్నూర్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న రామయ్య

చెన్నూర్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెన్నూర్ క్రీడలకు పెట్టింది పేరు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ ఒకటేమిటి ఇలా అన్ని క్రీడాల్లో చెన్నూర్‌కు చెందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ పీఈటీ కారెంగుల రామయ్య తన 40 సంవత్సరాల క్రీడా ప్రస్థానంలో వందలాది మంది క్రీడాకారులను తయారు చేశారు. జాతీయ స్థాయి క్రీడలంటే తెలియని రోజుల్లో జిల్లాకు జాతీయ స్థాయి క్రీడాకారులను అందజేసిన ఘనత రామయ్యకే దక్కుతుంది. రామయ్య ఆధ్వర్యంలో చెన్నూర్‌లో లెక్కలేనన్ని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. గత ఏప్రిల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ లీగ్ పోటీల విజయవంతానికి అహర్నిశలు కృషి చేశారు. ఎన్నో సన్మానాలు, సత్కారాలను అందుకున్నాడు. రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందినప్పటికీ నేటికీ ఆయన మైదానాన్ని వీడలేదు. ప్రతీ రోజు ఉదయం 5 గంటలకే మైదానంలో వ్యాయామం చేయడం, విద్యార్థులకు మెలకువలు నేర్పడం ఆయన దినచర్య.

సేవా కార్యక్రమాలు...

ఏ ఉద్యోగి అయినా ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి తీసుకుంటారు. రామయ్య ఉద్యోగ విరమణ పొందారు కానీ. నిరంతరం క్రీడాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నారు. గత ఏడాది పట్టణానికి చెందిన కేవీఎం ప్రకాశ్‌రావు నేతృత్వంలో రామయ్య, గురుకృప స్పోర్ట్స్, వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిత్యం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. క్రీడల్లో రాణిస్తున్న నిరుపేద విద్యార్థులను గుర్తిస్తున్నారు. అసోసియేషన్ ద్వారా వారికి నగదు, క్రీడా సామగ్రిని అందజేస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారు.

రామయ్య శిక్షణలో జాతీయ స్థాయి క్రీడాకారులు..

కారెంగుల రామయ్య వద్ద శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించి వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. చెన్నూర్ పట్టణానికి చెందిన మల్లేశ్, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాడు. స్పోర్ట్స్ కోటాలో మిలటరీలో హవల్దారుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. సీనియర్ క్రీడాకారుడు, వాలీబాల్‌తో కుస్తీ పోటీల్లో రాణించి పోలీసు శాఖలో ప్రస్తుతం ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. కోటపల్లి దేవులవాడలో జిల్లా పరిషత్ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న మల్లేశ్, టెబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో రాణించాడు. జంజర్ల సంతోష్ పరుగుపందెంలో జాతీయ స్థాయిలో రాణించాడు. ప్రైవేట్ పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయుడిగా చేస్తుండగా నరేశ్ అనే క్రీడాకారుడు రైల్వేలో పోలీసుగా పని చేస్తున్నాడు. ఇలా చాలా మంది క్రీడాకారులు వివిధ శాఖల్లో పని చేస్తున్నారు.

శ్వాస ఉన్నంత వరకు సేవలందిస్తా..



నా జీవితం క్రీడలతోనే ప్రారంభమైంది. 'ఉద్యోగ విరమణ పొందారు మైదానానికి ఎందుకు చక్కగా రెస్ట్ తీసుకోండి' అని అందరూ అంటుంటారు. నేను రిటైర్డ్ అయ్యానని అనుకోవడం లేదు. నా శ్వాస ఉన్నంత వరకు నాకు రిటైర్డ్‌మెంట్ లేదు. సాధ్యమైనంత వరకు జిల్లాలో చెన్నూర్ పేరును పదిలంగా ఉంచడమే నాలక్ష్యం.

– కారెంగుల రామయ్య, గురుకృప స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, రిటైర్డ్ పీఈటీ చెన్నూర్

ఆల్‌రౌండర్.. వినాయక్

- క్రికెట్‌లో రాణిస్తున్న భైంసా విద్యార్థి
- నేషనల్ మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రతిభ

భైంసా(ముథోల్): భైంసా పట్టణం పురాణబజార్ గల్లీకి చెందిన ముత్యప్‌వార్ వినాయక్ బాల్యంలో చెక్క బ్యాట్‌తో క్రికెట్ ప్రస్థానాన్ని మొదలెట్టాడు. ప్రస్తుతం నేషనల్ లెవల్‌లో రాణిస్తున్నాడు. మహిపాల్–ఉమారాణి దంపతుల కుమారుడు వినాయక్ చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. మహిపాల్ భైంసాలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. తన కొడుకు క్రికెట్‌పై ఆసక్తి కనబర్చడంతో ప్రోత్సహించాడు. భైంసా చుట్టూ నిర్వహించే టోర్నమెంట్‌కు తీసుకువెళ్లేవాడు. చిన్నతనంలో మ్యాచ్‌లు చూసి ఆసక్తి పెంచుకున్న వినాయక్ ప్రస్తుతం ఇంటర్ చదువుతూ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు.

అండర్–17లో..

ఇటీవలే ముంబాయిలో అండర్–17 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆల్ ఇండియా ఐసీఎస్ఈ అండ్ ఐఎస్ఈ మీట్ నిర్వహించారు. టీ 20 టోర్నమెంట్‌లో గుంటూరు, విజయవాడ, హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ బృందంలో భైంసా పట్టణానికి చెందిన వినాయక్ సైతం ఉన్నాడు. పోటీల్లో ఈ బృందం మూడో స్థానంలో నిలిచింది. భైంసా పట్టణానికి చెందిన వినాయక్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటికే ఈ క్రీడాకారుడు పలుమార్లు మ్యాన్‌ఆఫ్‌ది పతకాలు అందుకున్నాడు.

ఆల్‌రౌండర్‌గా..

క్రికెట్‌లో ఆల్‌రౌండర్ ప్రతిభతో వినాయక్ రాణిస్తున్నాడు. స్పిన్నర్‌గా వికెట్‌లు తీయడంలో దిట్ట. బ్యాటింగ్‌లోనూ పరుగులు రాబడుతున్నాడు. పాఠశాల స్థాయిలోనే క్రికెట్‌పై ఆసక్తితో ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాణించి రీజనల్ టోర్నమెంట్‌లోనూ పాల్గొన్నాడు. రీజనల్ స్థాయిలోనూ ప్రతిభకనబర్చిన వినాయక్ నేషనల్ టోర్నమెంట్‌లలో పాల్గొంటున్నాడు. క్రికెట్‌లో మరింత కష్టపడి రాణిస్తానని చెబుతున్నాడు. హెచ్‌సీఏ వన్‌డే లీగ్స్‌లోనూ ప్రతిభ కనబరుస్తున్నాడు.



క్రికెట్‌లో మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ కప్‌తో వినాయక్(ఫైల్)

తెలంగాణ తరఫున ఆడుతా..



ఎప్పటికైనా తెలంగాణ తరఫున నేషనల్ టీంలో క్రికెట్ ఆడుతాను. ఆ కళతోనే ముందుకు వెళ్తున్నాను. ఇండియా టీంలో సురేశ్‌రైనా అంటే ఎంతో ఇష్టం. క్రికెట్‌మ్యాచ్‌లు ఉంటే కచ్చితంగా చూస్తాను. హైదరాబాద్‌లో నేషనల్ మ్యాచ్‌లు జరిగిన టీ20లు జరిగిన, ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్న నేరుగా గ్రౌండ్‌కు వెళ్తా. అక్కడ ఇండియా ప్లేయర్స్‌ని కలువాలని అనుకుంటాను. కానీ సెక్యూరిటీ అనుమతించడం లేదు. ఎప్పటికైనా దేశం కోసం క్రికెట్ ఆడడమే నా లక్ష్యం.

– ముత్యప్‌వార్ వినాయక్